ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -255 | పేజీలు - 12 వెల - 03/- | ఆదివారం 28 డిసెంబర్ 2025

# వర్కింగ్ జర్నలిస్టులను విభజించొద్దు




**డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి**

**హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన**

**అదనపు కలెక్టర్‌కు వినపత్రం అందజేత**

**రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు**

హైదరాబాద్**డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
వర్కింగ్ జర్నలిస్టులను అక్రిడిటేషన్లు, మీడియా కార్డుల పేరుతో విభజించొద్దని డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ(డీజేఎఫ్‌టీ) రాష్ట్ర అధ్యక్షులు బాదిని ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే మస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు. డెస్క్ జర్నలిస్టులకు పాత పద్ధతిలోనే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట నిరసన చేపట్టి కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. అందులో భాగంగా లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట మిగతా 2లో...



# ప్రజాభిప్రాయాలకు పెద్దపీట



## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అభ్యంతరాలు, సూచనల స్వీకరణ తర్వాత స్వల్ప మార్పులు**

**గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని నిర్ణయం**

**డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సీఎం ఆదేశం**

**పలు జిల్లాలు, డివిజన్ల సరిహద్దుల్లో కీలక మార్పులు చేర్పులు**

అమరావతి,**డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
కొత్త జిల్లాలు, ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో పాటు పలు మార్పులతో ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై నెల రోజుల పాటు ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించగా, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు అందాయి. ఈ నేపథ్యంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం, ప్రజాభీష్టానికి అనుగుణంగా కొన్ని ముఖ్యమైన మార్పులకు ఆమోదం తెలిపింది.
ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన డిమాండ్‌ను గౌరవిస్తూ, గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రభుత్వానికి ప్రజాభిప్రాయంపై ఉన్న గౌరవాన్ని సూచిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మిగతా 2లో...

## జనవరి 5 నుంచి
# ఉపాధి బచావో అభియాన్

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం**

**మోడీ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం**


**రాష్ట్రాలు, పేదలపై విధ్వంసకర దాడి**

**విలేకరుల సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ**




న్యూఢిల్లీ **డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
గ్రామీణ ప్రజల జీవనోపాధిలో కీలకపాత్ర పోషించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహించనుంది. ఈ మేరకు శనివారం నాడిక్కడ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం (ఇందిరా భవన్)లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీమిగతా 2లో...

# ఏ11గా అల్లు అర్జున్



**‘పుష్ప 2’ తొక్కిసలాట కేసు...**

**అల్లు అర్జున్‌తో సహా 23 మందిపై ఛార్జ్‌షీట్**

**ఏ11గా అల్లు అర్జున్, ఏ1గా థియేటర్ యాజమాన్యం**

**మొత్తం 23 మందిని నిందితులుగా చేర్చిన పోలీసులు**

**థియేటర్ నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని నిర్ధారణ**

హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ‘పుష్ప 2’ సినిమా ప్రదర్శన సందర్భంగా జరిగిన తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ ఘటనకు సంబంధించి హీరో అల్లు అర్జున్‌తో సహా మొత్తం 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. మిగతా 2లో...

# గ్రేటర్ విజయవాడ, తిరుపతిలకు బ్రేక్

**సాంకేతిక కారణలాతో కొతకాలం వాయిదా**

**పురపాలకశాఖ మంత్రి నారాయణ వెల్లడి**

అమరావతి,**డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మిగతా 2లో...



## ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా
# ‘రెవెన్యూ క్లినిక్’లు..

**భూ సమస్యలపై ఇక రాతపూర్వక హామీ!**

**అర్జీదారులకు రసీదుతో పాటు రాతపూర్వక కార్యాచరణ పత్రం జారీ**

**పార్వతీపురం మన్యం జిల్లాలో విజయవంతమైన మోడల్**

**ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజల ప్రదక్షిణలు ఆపడమే లక్ష్యం**




2లో.

## ‘రప్పా రప్పా నరుకుతాం’ అంటే..
# రఫ్ఫాడిస్తాం

**రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం**

**జంతుబలులతో ఉన్మాదం**

**బర్త్‌డే రోజు ఇదేనా చేసేది**

**ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు**

**రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు**

**హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక**



అమరావతి,**డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. మిగతా 2లో...

# పేద పిల్లలకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్

**అనాథలు, పేదలకు విద్యాదానం చేస్తున్న సంస్థ**


**గండిపేట ఒకప్పుడు రాజకీయ నేతల శిక్షణ కేంద్రం**

**ఎన్టీఆర్ట్ ట్రస్ట్ వార్షికోత్సవంలో చంద్రబాబు**

హైదరాబాద్**డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
పేద పిల్లలకు అండగా ఉండాలనే ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వార్షికోత్సవంలో సీఎం మాట్లాడారు. గండిపేటకు వస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు పార్టీ ప్రధాన కార్యాలయం ఇక్కడ ఉండేది. ఒకప్పుడు రాజకీయ నేతలకు శిక్షణ ఇచ్చే కేంద్రం ఇది. ఇప్పుడు అదే స్థలంలో పిల్లలకు చదువు నేర్పుతున్నారు. రకరకాల కారణాల వల్ల చాలామంది పిల్లలు అనాథలుగా మారేవారు. ఆ పిల్లలకు పెద్ద దిక్కుగా మిగతా 2లో...



## తెలంగాణలో మహిళలకు
# ‘కామన్ మొబిలిటీ కార్డు’..
## ఇక ఆధార్ అవసరం లేదు




**మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల జారీ**

**ఒకే కార్డుతో బస్సు, మెట్రో, ఎంఎంటీఎస్ సేవలు**

**ప్రయాణికుల డేటాతో ఆర్టీసీ రూట్ల క్రమబద్ధీకరణ**

**భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు అనుసంధానం**

హైదరాబాద్**డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ‘మహాలక్ష్మి’ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా మిగతా 2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్ స్థానంలో అడ్డరోడ్డు జంక్షన్‌ను కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్‌లో, అచ్యుతాపురం మండలాన్ని కొత్తగా ఏర్పడనున్న అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చనున్నారు. మార్కాపురం జిల్లా పరిధిలోకి దొనకొండ, కురిచేడు మండలాలను తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు.

రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు కానున్న పోలవరం జిల్లా విషయంలో మాత్రం ఎలాంటి మార్పులు చేయకుండా, ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకారమే యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు.

విస్తీర్ణంలో చాలా పెద్దదిగా ఉన్న ఆదోని పట్టణాన్ని రెండు మండలాలుగా విభజించాలనే ప్రతిపాదనపై కూడా సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో కలపడంపై చర్చ జరిగినప్పటికీ, దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యధావిధిగానే...**

– శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం
– అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం.
–కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం
–అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయడం
– కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు... ప్రకాశం జిల్లాలో విలీనం
– కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు... కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు...
– పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు
–చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం
– చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పు
– శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
–కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమడగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం
–పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా 'రెవెన్యూ క్లినిక్'లు..

## భూ సమస్యలపై ఇక రాతపూర్వక హామీ!

**అమరావతి,డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి సత్ఫలితాలనిచ్చిన 'రెవెన్యూ క్లినిక్' విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త విధానం ప్రకారం, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో 'ప్రత్యేక రెవెన్యూ డెస్క్' (రెవెన్యూ క్లినిక్) ఏర్పాటు చేస్తారు. ఇకపై భూ సమస్యలపై అర్జీ ఇవ్వడానికి వచ్చే పౌరులకు కేవలం రసీదు మాత్రమే కాకుండా, వారి సమస్యను ఎవరు, ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టంగా పేర్కొంటూ ఒక 'సర్టిఫైడ్ యాక్షన్ ప్లాన్' (కార్యాచరణ పత్రం) అందిస్తారు. ఈ పత్రంపై డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి సంతకం ఉంటుంది. దీంతో తమ పని పురోగతి గురించి తెలుసుకునేందుకు ప్రజలు పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి తమ జిల్లాలో అమలు చేస్తున్న 'రెవెన్యూ క్లినిక్' విధానం విజయవంతమైన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానం ద్వారా అర్జీల పునరావృతం తగ్గడం, ప్రజల్లో నమ్మకం పెరగడం గమనించిన సీఎం చంద్రబాబు, దీనిని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీసీఎల్ఏను ఆదేశించారు. ఈ నిర్ణయంపై కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "జిల్లాలో మేం ప్రవేశపెట్టిన విధానాన్ని ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా వినియోగిస్తున్నారు. అర్జీ నమోదు చేసిన వెంటనే, సమస్య పరిష్కారానికి పట్టే సమయం, బాధ్యతగల అధికారి వివరాలతో యాక్షన్ ప్లాన్ జనరేట్ అవుతుంది. అంతేకాకుండా, గడువు ముగిశాక ఐవీఆర్ఎస్ (%×ఎ=ా%) ద్వారా అర్జీదారునికి ఆటోమేటెడ్ కాల్ వెళ్లి, సమస్య పరిష్కారమైందో లేదో ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. ఈ నూతన విధానంతో రెవెన్యూ యంత్రాంగంలో జవాబుదారీతనం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# జనవరి 5 నుంచి ఉపాధి బచావో అభియాన్

(మొదటి పేజీ తరువాయి)

నేత సోనియా గాంధీ, తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎ.రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్‌వీందర్ సింగ్ సుఖ్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సీడబ్ల్యూసీ సభ్యులు పాల్గొన్నారు. తొలుత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.

ఇటీవల మరణించిన కాంగ్రెస్ నేతలు శివరాజ్ పాటిల్, శ్రీప్రకాష్ జైస్వాల్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, దాని పరిణామాలను మోడీ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా "ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో అభియాన్"ను నిర్వహిస్తామన్నారు. వీబీ–జీ రామ్ జీ చట్టంతో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. పేదలను అణచివేయడానికి తీసుకొచ్చిన ఈ చట్టానికి వ్యతిరేకంగా వీధుల్లో, పార్లమెంట్‌లో పోరాడుతామని హెచ్చరించారు. 2015లో భూ సేకరణ చట్ట సవరణలు, 2020–21లో రైతులు చారిత్రాత్మక పోరాటంతో మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకున్న మూడు వ్యవసాయ చట్టాల వలే, దీన్ని ఉపసంహరించుకోవాల్సి వస్తుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) తీవ్రమైన సమస్య అని, దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి మోడీ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం కలిసి పన్నిన కుట్ర అని ధ్వజమెత్తారు. అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీ పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించకుండా, ఇతర బూత్‌లకు బదిలీ చేయకుండా చూసుకోవాలని సూచించారు. దీనికి కోసం




బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లాలన్నారు. కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. 2026లో రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని స్పష్టం చేశారు. ఈడీ, ఐటీ, సీబీఐల దుర్వినియోగం జరుగుతోందని, నేషనల్ హెరాల్డ్ కేసులో న్యాయ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులను ఆయన ఖండించారు. ఈ ఘటనపై దేశం మొత్తం ఆందోళన చెందుతోందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్న సంస్థలు క్రిస్మస్ వేడుకలపై చేసిన దాడులు మత సామరస్యాన్ని దెబ్బతీశాయని, ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్టకు కళంకం తీసుకువచ్చాయని విమర్శించారు.

### రాష్ట్రాలు, పేదలపై విధ్వంసకర దాడి

మోడీ సర్కార్ రాష్ట్రాలు, పేద ప్రజలపై నోట్ల రద్దు మాదిరిగానే విధ్వంసకర దాడికి పాల్పడిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రభుత్వ చర్యను కాంగ్రెస్ ప్రతిఘటిస్తోందని, ఇందుకు ప్రతిపక్షాలన్నీ మద్దతిస్తున్నాయని స్పష్టం చేశారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని వివరించారు. 'పేదల కడుపుపై తన్నిన మోడీ ప్రభుత్వం, పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని విమర్శించారు. ఎంజీఎన్ ఆర్ఈజీఏ కేవలం ఒక చట్టం కాదని, రాజ్యాంగం ఇచ్చిన పని హక్కు అని వెల్లడించారు.

ఉపాధి హామీ చట్టానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయని, దాన్ని రద్దు చేయడమంటే మహాత్మా గాంధీని అవమానించడ మేనని దుయ్యబట్టారు. ప్రధాని మంత్రివర్గాన్ని సంప్రదించకుండా, అధ్యయనం చేయకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని ధ్వజమెత్తారు. దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందనడానికి ఇదే ఉదాహరణ అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్‌ను నాశనం చేసిన మోడీ ప్రభుత్వం, ఇప్పుడు గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏండ్లుగా ఆర్థిక భరోసానిస్తున్న పథకాన్ని ఆపితే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# 'రప్పా రప్పా నరుకుతాం' అంటే రఫ్పాడిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

# తెలంగాణలో మహిళలకు 'కామన్ మొబిలిటీ కార్డు'..

(మొదటి పేజీ తరువాయి)

'కామన్ మొబిలిటీ కార్డు' లను జారీ చేయనుంది. ప్రస్తుతం ఆధార్ కార్డుతో ప్రయాణిస్తున్న సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ స్మార్ట్ కార్డుల విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని రూపకల్పన కోసం ప్రభుత్వం ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)తో ఒప్పందం చేసుకుంది.

గతేడాది ప్రారంభమైన మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు సుమారు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. దీనికోసం ప్రభుత్వం ఆర్టీసీకి రూ. 8,500 కోట్లు చెల్లించింది. అయితే, ప్రయాణ సమయంలో ఆధార్ కార్డు చూపించడం వల్ల కండక్టర్లు, ప్రయాణికుల మధ్య తరచూ ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఆధార్‌పై ఫొటోలు స్పష్టంగా లేకపోవడం, నకిలీ కార్డుల వినియోగం వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చింది.

ఈ స్మార్ట్ కార్డు కేవలం బస్ పాస్ మాత్రమే కాదు, బహుళ ప్రయోజనకారిగా ఉపయోగపడనుంది. మహిళలు బస్సుల్లో ఈ కార్డును ట్యాప్ చేసి ఉచితంగా ప్రయాణించవచ్చు. అంతేకాకుండా ఇందులో డబ్బులు లోడ్ చేసుకుని మెట్రో రైలు, ఎంఎంటీఎస్ వంటి ఇతర రవాణా సేవలను కూడా వినియోగించుకోవచ్చు. దీనివల్ల ప్రయాణికులు ప్రతిసారీ ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ఈ కార్డుల జారీతో ప్రభుత్వానికి ప్రయాణికుల డేటా కచ్చితంగా అందుబాటులోకి వస్తుంది. ఏయే మార్గాల్లో మహిళల రద్దీ ఎక్కువగా ఉందో గుర్తించి, దానికి అనుగుణంగా బస్సు సర్వీసులను సర్దుబాటు చేసే అవకాశం కలుగుతుంది. దీనివల్ల ఆర్టీసీకి నష్టాలు తగ్గడమే కాకుండా, రవాణా వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది. భవిష్యత్తులో రేషన్, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ పథకాలను కూడా ఇదే కార్డుకు అనుసంధానించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముందుగా మహిళలతో ప్రారంభించి, దశలవారీగా రాష్ట్ర ప్రజలందరికీ ఈ కార్డులను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# పేద పిల్లలకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలనే ఈ విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టాం. ఆ నాడు నాటిన చిన్న మొక్క.. ఇవాళ పెద్ద వృక్షంగా తయారైంది. ఈ విద్యాసంస్థను సమర్థంగా నిర్వహిస్తున్న ఘనత భువనేశ్వరిదే. గ్రూప్–1 పోస్టులకు ఇక్కడి నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఐఐటీలు, ఎన్‌ఐటీల్లో 29 మంది సీట్లు సంపాదించారు. ఇప్పుడు పలు చోట్ల 1,641 మంది పిల్లలు చదువుతున్నారు. చిన్న పాఠశాల నుంచి ఇంటర్, డిగ్రీ కాలేజీ వరకుఈ సంస్థ ఎదిగింది. నా చొరవ వల్లే ఉన్నతవిద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ మారింది. ఎవరైనా వ్యవసాయం, వ్యాపారం ద్వారా సంపాదించాలనే హెరిటేజ్ పెట్టాం. మొదట్లో హెరిటేజ్ బాధ్యతలు తీసుకునేందుకు భువనేశ్వరి ఒప్పుకోలేదు. తర్వాత హెరిటేజ్‌ను సమర్థంగా నిర్వహించే స్థాయికి ఆమె చేరారు. ఆరోజు హైటెక్‌సిటీ కట్టి ఐటీని ప్రోత్సహించాను. ఈరోజు మళ్లీ డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ వ్యాలీ, క్వాంటమ్ కంప్యూటర్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్, డ్రోన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీకి చిరునామాగా ఏపీని తయారు చేయాలని నెక్స్ట్ జెనరేషన్‌కు వెళ్లాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాం' చంద్రబాబు అన్నారు.

-------------

# ఏ11గా అల్లు అర్జున్

(మొదటి పేజీ తరువాయి)

థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని పోలీసులు తమ నివేదికలో నిర్ధారించారు. ఛార్జ్‌షీట్‌లో సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1గా, హీరో అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చారు. వీరితో పాటు ముగ్గురు మేనేజర్లు, ఎనిమిది మంది బౌన్సర్ల పేర్లను కూడా నిందితుల జాబితాలో పొందుపరిచారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను కూడా ఛార్జ్‌షీట్‌లో చేర్చారు. గతేడాది డిసెంబర్ 3న 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా ఈ తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రదర్శన చూడటానికి వెళ్లిన రేవతి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసుకు సంబంధించి గతంలో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ప్రమాదం జరిగి ఏడాది కావొస్తున్నా శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా మెరుగుపడలేదు. అతను ఇప్పటికీ నడవలేని, మాట్లాడలేని స్థితిలోనే ఉన్నాడని తండ్రి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీతేజ్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గతంలో అల్లు అర్జున్, అల్లు అరవింద్ రూ. 75 లక్షలు అందించారు. అల్లు అర్జున్, అల్లు అరవింద్... బాధితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు వారి బ్యాంకు ఖాతాలో రూ. 2 కోట్లు డిపాజిట్ చేసినట్లు నిర్మాత దిల్ రాజు తెలిపారు.

# గ్రేటర్ విజయవాడ, తిరుపతిలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి పక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ఎ÷–లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷–లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# వర్కింగ్ జర్నలిస్టులను విభజించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టులు పెద్దసంఖ్యలో హాజరవ్వగా.. టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే, ఎస్‌జాట్ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా డీజేఎఫ్‌టీ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు తీసేసి మీడియా కార్డులు ఇవ్వడం సరికాదన్నారు. ఇది జర్నలిస్టుల పట్ల వివక్ష చూపినట్టవుతుందన్నారు. జీవో నెంబర్ 252ను సవరించాలని, స్పోర్ట్స్, సినిమా, ఫీచర్స్, వెబ్, కల్చరల్, బిజినెస్, కార్టునిస్టులకు గతంలో మాదిరిగానే అక్రిడిటేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. డీజేఎఫ్‌టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పి.విజయ మాట్లాడుతూ.. జర్నలిస్టుల మధ్య విభజన తీసుకురావడం సరికాదని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే సవరించడం తోపాటు గతంలో మహిళా జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న అక్రిడిటేషన్లలో 33శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ కదిరవన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్‌టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రాజారామ్, కోశాధికారి నిసార్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ప్రధాన కార్యదర్శి బి.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు. అక్రిడిటేషన్లకు సంబంధించి 252 జీవోను సవరించాలని కోరుతూ మిగతా జిల్లాల్లోనూ ఆందో ళన కార్యక్రమాలు జరిగాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టరేట్ల ఎదుట డెస్కు జర్నలిస్టులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. జర్నలిస్టుల ఆందోళనకు వివిధ జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టరేట్ల ఎదుట భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. వర్కింగ్ జర్నలిస్టు లను విభజించకుండా అర్హులైన అందరికీ అక్రిడిటేషన్లు జారీ చేయాలని ఆదిలాబాద్ కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. డెస్క్ జర్నలిస్టుల పై ప్రభుత్వం వివక్షత వీడాలని జీఓ నెం.252ను రద్దు చేయాలంటూ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా సబ్‌ఎడిటర్లు డిమాండ్ చేశారు. ఇంకా మిగతా చోట్ల కూడా జర్నలిస్టులు కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదివారం 28 డిసెంబర్ 2025

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు**

**కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
రహదారి ప్రమాదాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగం (ఓవర్ స్పీడ్), అధిక లోడ్ (ఓవర్ లోడ్)తో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనం నడపడం నేరమని ప్రజలకు వివరించారు.రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు.

## పాములపాడు ఎస్సై పి.తిరుపాలును ఘనంగా సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు.





**పాములపాడు డిసెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చిన ఎస్ఐ- పి.తిరుపాలు ను ప్రజాసంఘాల నాయకులు నంద్యాల జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి & నందికొట్కూరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల ఇంచార్జ్ కోట ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పి పాములపాడు మండల అధ్యక్షుడు జడల శ్రీనివాసులు మాదిగ, మాల మహానాడు సీనియర్ నాయకులు బాలస్వామి,మాల, బీజేపీ దళిత ముక్తి మోర్చా పగద్యాల మండల అధ్యక్షుడు రవీంద్ర, నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల మోహన్ మాదిగ, జాతీయ మాల మహానాడు పాములపాడు మండల అధ్యక్షుడు బేతి.పుల్లయ్య, తదితర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.

## పాములపాడు ఎస్సై-పి.తిరుపాలు ను ఘనంగా సన్మానం చేసిన మండల మాంద్ర సేవాదళ్ నాయకుడు భావన.రాము





**పాములపాడు డిసెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.తిరుపాలు ను బుద్దానగర్, వాల్మీకినగర్, మిట్టకందాల గ్రామాల కూటమి నాయకులు మరియు మాంద్ర సేవాదళ్ నాయకులు భావన.రాము, బూత్ అధ్యక్షులు బీవీ.నాగేశ్వరావు, నాగార్జున, మునిస్వామి, బూత్ ఉపాధ్యక్షుడు నాగ శ్రీనివాసులు, సంజన్న లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## పాములపాడు ఎస్సై- పి.తిరుపాలును ఘనంగా సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు.





**పాములపాడు డిసెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చిన ఎస్ఐ- పి.తిరుపాలు ను ప్రజాసంఘాల నాయకులు నంద్యాల జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి %ఁ% నందికొట్కూరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల ఇంచార్జ్ కోట ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పి పాములపాడు మండల అధ్యక్షుడు జడల శ్రీనివాసులు మాదిగ, మాల మహానాడు సీనియర్ నాయకులు బాలస్వామి,మాల,
బీజేపీ దళిత ముక్తి మోర్చా పగద్యాల మండల అధ్యక్షుడు రవీంద్ర, నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల మోహన్ మాదిగ, జాతీయ మాల మహానాడు పాములపాడు మండల అధ్యక్షుడు బేతి.పుల్లయ్య, తదితర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.

## గుంటూరు వేదికగా ప్రపంచ తెలుగు మహాసభలు

**గుంటూరు, డిసెంబర్ 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ప్రపంచ తెలుగు మహాసభలు–2026 గుంటూరు జిల్లాలో జరగనున్నాయి. జనవరి 3, 4, 5 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌హెచ్–16 పక్కనే ఉన్న శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఈ వేడుకలకు ఆతిథ్యమివ్వనుంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ప్రజా గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గత కొన్ని నెలలుగా మహాసభలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. 40 దేశాలకు చెందిన 62 తెలుగు సంఘాలకు ఇప్పటికే ఆహ్వానాలు పంపగా తాము తప్పక పాల్గొంటామని ఆయా అసోసియేషన్లు సమాచారం పంపాయి. మూడు రోజుల పాటు మొత్తం 22 సాహితీ సదస్సులు జరుగుతాయి. 4వ తేదీన ఉత్తరాఖండ్ నుంచి వచ్చే ఆదిశంకర పీఠాధిపతుల ప్రవచనం ఉంటుంది. నాలుగు రాష్ట్రాల గవర్నర్లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లో లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

# ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలి







**చిప్పగిరి, డిసెంబర్, 27,( రిపబ్లిక్ న్యూస్)**
ఆదోని సాధన కమిటీ అధ్వర్యం లో మాలమహానాడు సంఘాలు, 42రోజు వ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న సందర్భంగా, చిప్పగిరి జనసేనపార్టీ మండల అధ్యక్షులు కె చిరంజీవి ఆదోని చేరుకొని దీక్ష శిబిరాన్ని సందర్శించి పూర్తి సంఘీభావం శనివారం తెలియజేశారు, అనంతరం మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితే ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆదోని కేంద్రంగా ఆదోని ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా విభజించినట్లయితే పరిపాలన సౌలభ్యం సులభతరం అవుతుందని, విద్యా వైద్యం కోసం ఆదోని డివిజన్ ప్రజలు బళ్లారి కర్నూలు ప్రాంతాలకు విద్య వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారని వాణిజ్యపరంగా రైతులకు కూడా జిల్లా కేంద్రానికి వెళ్లడం ఇబ్బందిగా మారుతుందని ఆదోని జిల్లా చేస్తే ఈ ఐదు నియోజకవర్గాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆదోని జిల్లా అయ్యేంతవరకు అన్ని పార్టీలు ఏకమై జిల్లా సాధిస్తామని తెలియజేశారు, కావున ఏది ఏమైనా ఆదోని రెవెన్యూ డివిజన్ వెనుకబడిన ప్రాంతం



కావున కచ్చితంగా ఆదోని జిల్లా ప్రకటించేంతవరకు కూడా, పోరాటాలు చేస్తున్న వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆలూరు నియోజకవర్గం నుండి కూడా దశలవారీగా దీక్ష శిబిరాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఈ ఆదోని జిల్లా అనేది ఏ పార్టీకి సంబంధించినది కాదు, జెండాలు ఏవైనా,సంఘాలు ఏవైనా మన అజెండా ఆదోని జిల్లా మాత్రమే, అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి, మన ఆదోని అభివృద్ధి కొరకు అందరూ ప్రతిపక్ష నాయకులు మరియు పాలకులు అందరూ గళము విప్పాలని, జిల్లా సాధించాలని ఈ సందర్భంగా ఆదోని డివిజన్ ప్రజలకు చిప్పగిరి మండలం



జనసేన అధ్యక్షుడు కే. చిరంజీవిపిలుపునిచ్చారు.ఇందులో మాలమహానాడు నాయకులు , రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మహానంది, దాసరి నరేష్, వీరేష్, గోపాల్ కృష్ణ పాల్గొనటం జరిగింది.

# సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

**మహిళల భద్రతకు పటిష్ట చర్యలు : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ తదితర సేవలపై అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, శక్తి టీం బృందాలు కలిసి మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై విద్యార్థినిలకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ, అత్యవసర సమయంలో అందుబాటులో ఉన్న పోలీస్ సేవలను వివరించారని తెలిపారు.శక్తి టీం బృందాలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినిలకు శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్ %ఁ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,డయల్ 112, డయల్ 100, 1098, 1930, శక్తి యాప్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రత కోసం శక్తి వాట్సప్ నంబర్ 7993485111 ను ప్రతి ఒక్కరూ తమ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలని కోరారు.ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం కనిపిస్తే లేదా సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలియజేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలు మరియు వాటికి సంబంధించిన చట్టాలపై కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. 2025 జనవరి నుంచి డిసెంబర్ 27 వరకు జిల్లాలో 21,033 మంది శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి

**నిరుద్యోగ భృతి హామీ అమలుకు నిధులు కేటాయించాలి : ఏఐవైఎఫ్ డిమాండ్**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట ఖాళీ ప్లేట్లతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ, 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. నోటిఫికేషన్ విడుదలలో ఆలస్యం జరిగితే నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో పాటు నిరుద్యోగ భృతి హామీని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే కనీసం రాబోయే జనవరి 1వ తేదీనైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కేవలం ప్రైవేట్ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుని పత్రికల్లో ఉద్యోగాలు చూపిస్తూ నిరుద్యోగులను మోసం చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్, ఏఐవైఎఫ్ నగర నాయకులు వంశీ, కృష్ణ, శ్రీకాంత్, హుస్సేన్, రాజ్‌కుమార్, ప్రభాకర్, రసూల్, నరేష్, సుల్తాన్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు

## - వడ్డే తులసి కుమార్‌పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు

**ఇప్పటివరకు ముగ్గురిపై జిల్లా బహిష్కరణ -శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్ట్ తప్పదని ఎస్పీ హెచ్చరిక**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
కర్నూలు జిల్లాలో శాంతిభద్రతలను కాపాడే దిశగా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపడుతోంది. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అలవాటు పడిన వ్యక్తులపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేస్తూ చర్యలు తీసుకుంటోంది.కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్‌లో నివాసముంటున్న వడ్డే తులసి కుమార్ (వడ్డే రామాంజనేయులు పెద్ద కుమారుడు) పై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఐఏఎస్ జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రతిపాదనల మేరకు అమల్లోకి వచ్చాయి.వడ్డే తులసి కుమార్‌పై కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ నెంబర్ 389 నమోదు కాగా, ఐదు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.



హత్యలు, దోపిడీలు, ఎస్సీ%-%ఎస్టీ వర్గాలపై దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం వంటి పలు తీవ్రమైన కేసులు అతనిపై నమోదయ్యాయి. ఈ కేసుల్లో పలుమార్లు రిమాండ్‌కు వెళ్లి జైలు శిక్ష అనుభవించినప్పటికీ అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోవడంతో జిల్లా యంత్రాంగం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన ముగ్గురిపై ు వడ్డే రామాంజనేయులు, పటాన్ ఇమ్రాన్ ఖాన్, వడ్డే తులసి కుమార్‌లపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా రౌడీయిజంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, జిల్లా బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.ప్రజలు ప్రశాంతంగా, చట్టానికి లోబడి జీవించాలని, అలాగే చెడు నడత కలిగిన మరికొందరి పేర్లు కూడా జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# రైతుల పశువుల అభివృద్ధికోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం

## :- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య





**పాములపాడు డిసెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్:-** నందికొట్కూరు నియోజకవర్గం ,పాములపాడు మండలం
మద్దూరు గ్రామంలో, 10 లక్షల వ్యయంతో 5 మినీ గోకులం షెడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ %ఢ% మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి లు రిబ్బన్ కటింగ్ చేసి, శిలాఫలకాలు ఆవిష్కరణ, పాడి పశువుల ప్రవేశంతో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని అన్నారు. ఎటువంటి రోగాలు రాకుండా పాడి పశువులకు రక్షణగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎస్సై పి. తిరుపాలు, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల నాయకులు మిట్ట కందల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్, మద్దూరు తిమ్మారెడ్డి, ఎర్రగూడూరు హరినాథ్ రెడ్డి, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు షేక్.కరీం బాష, తుమ్మలూరు రామలింగారెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, పూసల కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ షేక్షావలి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో- జయంతి, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది





# మత్తు పదార్థాల అనర్థంపై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

**డ్రగ్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు**

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**శ్రీ సత్యసాయి క్రైమ్, డిసెంబరు 27,(రిపబ్లిక్ న్యూస్):**
డ్రగ్స్ రహిత శ్రీ సత్యసాయి జిల్లా కొరకు పాటు పడి యువతను కాపాడుకునేలా అందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈగిల్ అండ్ ఎన్కార్డ్ మీటింగ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో జిల్లాలో గంజాయి, మత్తుపదార్థాల నివారణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన చర్యలను పిపిటి ద్వారా ఎస్పీ సమావేశంలో వివరించారు.

**చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలి**
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా స్థాయిలో కూడా మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయన్నారు. పాఠశాలలు, కళాశాలలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

**"డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేద్దాం**

జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి సీజ్ 51 మందిని అరెస్ట్ చేశామని, 7 వాహనాలు కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోలీసు అధికారి లక్ష్మీకాంతరెడ్డి, ఈగల్ ఎస్సై శ్రీహరి, డీఈవో కిష్టప్ప, డిఆర్డిఏ పిడి నర్సయ్య, డిఐఓ సయ్యద్ ఓలా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

**రెండున్నర లక్షలకు చేరిన కిలో వెండి**



హైదరాబాద్, **డిసెంబర్ 27** వెండి, బంగారం ధరలు మరోమారు భారీగా పెరిగాయి. వరుసగా రోజూ వేలల్లో పెరుగూత పోతున్నాయి. తాజాగా కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24 క్యారెట్ల ధర రూ.1.43 లక్షలు, 22 క్యారెట్ల ధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

# కొణతాలపల్లిలో నూతన పీహెచ్‌సీ భవనానికి శంకుస్థాపన





**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం కొణతాలపల్లి గ్రామంలో శనివారం వైద్యశాఖ ఆధ్వర్యం లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షల వ్యయంతో ఈ పీహెచ్‌సీ భవనాన్ని నిర్మించనున్నారు.
ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించ డమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన పీహెచ్‌సీ భవనం నిర్మాణం పూర్తయ్యాక కొణతాలపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, కూటమి నేతలు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు





**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**వైఎస్ఆర్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి శనివారం జన్మదిన సందర్భంగా కల్లూరు అర్బన్ 28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి , పాలకోలను రమేష్ మరియు చెట్లమల్లాపురం మధు,ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని సోమిశెట్టి నగర్ కాలనీ నందు మరియాదన్ (మదర్ థెరిసా సంస్థ) ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనాథ వృద్ధులకు భోజనం అందించారు

# పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా





**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 26,( రిపబ్లిక్ న్యూస్)**
వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే .కాటసాని రాంభూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజున అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శ్రీధర్ రెడ్డి ఆయన సతీమణి డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక కర్నూలు నగరంలో జోహారాపురం రోడ్డు అయ్యప్ప స్వామి ఆలయంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానమును ఏర్పాటుచేసిన పెద్దపాడు శ్రీధర్ రెడ్డి ఆయన సతీమణి డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక ఈ కార్యక్రమానికి (కాటసాని దంపతులు) కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమును ప్రారంభించారు



# పాణ్యం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**ఓర్వకల్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం కల్లూరు మండలంలోని లక్ష్మీపురం సమీపంలోని జగన్నాథగట్టు వద్ద సుమారు వెయ్యి కోట్లతో నేషనల్ లా యూనివర్సిటీ పిన్నాపురంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక ఇంధన నిల్వ ప్రాజెక్టు "Green ko ఓర్వకల్ గుట్టపాడులో వెయ్యి మందికి ఉపాధి కల్పించే Jai Raj స్టీల్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి ఫ్యాక్షన్ గడ్డపై అభివృద్ధిని పరుగులు పెట్టించిన ప్రగతి ప్రదాత..పాణ్యం ప్రజల భాగ్య విధాత.గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా వందల ఎకరాలు సస్యశ్యామలం చేసిన రైతు బాంధవుడు జీవో నెంబర్ 69 ద్వారా శ్రీశైలం ముంపు బాధితులకు న్యాయం జరగాలని అసెంబ్లీలో గళం విప్పిన ప్రజానేత.ఓర్వకల్, గడివేముల, కల్లూరు మండలములలో త్రాగు సాగు నీరు సమస్యల పరిష్కారం కొరకు హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టుల నిర్మాణం కొరకు పోరాడే భావి తరాలకు స్ఫూర్తి ప్రదాత శ్రీ కాటసాని రామ్ భూపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్ రెడ్డి అభిమానులు శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని అన్నారు అభిమానులు

# నందిగామలో ప్రజా దర్బార్

## : ప్రజల వద్దకే పాలన - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం 16వ వార్డు దుర్గా నగర్‌లో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నేతలతో కలిసి హాజరైన ఆమె నేరుగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి వినతినిఆన్‌లైన్‌లో నమోదు చేసి పారదర్శకంగా పరిష్కార చర్యలుచేపడతామని తెలిపారు. కూటమి పాలనలో ప్రజల వద్దకే అధికారులు



వచ్చి సమస్యలు పరిష్కరించే విధానం అమలులో ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి నిదర్శన మని ఆమె పేర్కొన్నారు. నందిగామ మున్సిపల్ పరిధిలో కూటమి ప్రభుత్వ హయాంలో ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా 16వ వార్డులోనే 20 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రజలు ఎదుర్కొం టున్న చిన్నా%-%పెద్దా సమస్య లన్నింటినీ గుర్తించి పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో నందిగామను మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టంచేశారు.

## లక్ష్మీపురంలో రైతులకు రూ.1 కోటి చెక్కుల పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలోని లక్ష్మీపురం ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో శనివారం రైతులకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని 20 మంది రైతులకు మొత్తం రూ.1 కోటి విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులే రాష్ట్రానికి వెన్నెముక అని, వారి అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు సకాలంలో రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. రైతులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని పంటల దిగుబడిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు పటాపంచల రాంబాబు, వాసిరెడ్డి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, సహకార సంఘం ప్రతినిధులు, కూటమి నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ సహకారంతోలభించిన ఈ ఆర్థిక సహాయానికి రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కంకర టిప్పర్ల మోత

## ప్రమాదాలకు ఆహ్వానం!



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
మండలం పరిధిలో ఓవర్‌లోడ్ తో మితిమీరిన వేగంతో దూసుకెళ్తున్న కంకర టిప్పర్లు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. పగలు%-%రాత్రి తేడా లేకుండా రహదారులపై తిరుగుతున్న ఈ టిప్పర్లపై అధికారులు కన్నెత్తి చూడక పోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్ద టిప్పర్ల నుంచి కంకర రోడ్డుపై చల్లాచెదురుగా పడిపోతుండ టంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. రాత్రి వేళ ఈ కంకర స్పష్టంగా కనిపించక ద్విచక్ర వాహనదారు




లు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు కిందపడి గాయాల పాలైనట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని టిప్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెద్ద ప్రమాదం జరగకముందే రహదారిని సురక్షితంగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జగ్గయ్యపేటకు శాశ్వత మంచినీటి పరిష్కారం దిశగా అడుగులు

## డ్రైనేజీ పనుల్లో నాణ్యతపై రాజీ లేదు : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు మెరుగైన మౌలికసదుపాయాలు కల్పించడమే లక్ష్యంగాప్రభుత్వం పనిచేస్తోందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ సిబ్బందితో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్మించబోయే ఈ.ఎల్.ఎస్.ఆర్ మంచినీటి ట్యాంకుల స్థలాలను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. పట్టణానికి పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా కల్పించేందుకు ప్రతిపాదిత పైప్‌లైన్ నెట్‌వర్క్ వివరాలను పబ్లిక్ హెల్త్ ఈఈ, ఏఈ లు మ్యాపుల ద్వారా వివరించారు. ప్రతి ఇంటికీ సమృద్ధిగా నీరు అందేలా, ఎక్కడా నీటి ఎద్దడితలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం రూ.76 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని అధికారులను హెచ్చరించారు. మురుగునీరు సాఫీగా వెళ్లేలా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చొరవతోపట్టణానికి భారీగా నిధులు మంజూరవుతు న్నాయని తెలిపారు. మంచినీటి ట్యాంకులు, డ్రైనేజీ పనులతో జగ్గయ్యపేట పట్టణ రూపురేఖలుమారబోతున్నా యని, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు సహకరించాలనికోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేదలాపురి అలేఖ్య సైదా, షేక్ జాన్ మియా, జాఫర్, నంద, లక్ష్మణరావు, పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ సుబ్రమణి



**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్) డిసెంబర్ 27:**కుప్పం నియోజకవర్గ గుడిపల్లి సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి..వారి బంధువులు ఎవరు రాకపోవడంతో తనువు తీరిన అనాథ శవానికి నేను సైతం అంటు దగ్గరుండి తన సొంత ఖర్చులతో సంప్రదాయబద్ధంగా రైల్వే పోలీసులు ఆధ్వర్యంలో దహన క్రియలు చేసి మనసున్న మనిషిగా నిరూపించుకున్నా డీకే పల్లి తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ డివి. సుబ్రమణి, ఈజీ ఎమేష్. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ సిబ్బంది శివశంకర్, రమేష్, మాదేశ్, శివ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు..

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

### ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం క్లాక్ టవర్ ,డిసెంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం



జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

# జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి.





**ఓబులవారిపల్లి**
**డిసెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్.**
కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ని,మరియు ఆయన సతీమణి వరలక్ష్మిని రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సుగవాసి ప్రసాద్ బాబు శనివారం ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లె పంచాయతీలోని ఆయన స్వగృహంలో కలిశారు, ఆయనతోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, ఓబులవారిపల్లె మండలం తెలుగుదేశం పార్టీ యువ నేత సాయి వికాస్ రెడ్డి ని కలవడం జరిగినది, ఈ సందర్భంగా రూపానంద్ రెడ్డి, ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువ నేత సాయి వికాస్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు,పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై కలిసి పనిచేయాల్సిన అవసరంపై నేతలు చర్చించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# కొండారెడ్డిపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా ఎన్నికైన ఎర్రోళ్ల పూజ మాణిక్యం.

## గ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటా

## త్రిష దామోదర్ రాజనర్సింహ ఆశీర్వాదంతో గ్రామం అభివృద్ధి చేస్తా.

**అందోల్ డిసెంబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్)**



అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎర్రోళ్ల పూజ మాణిక్యం కీ ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా పట్టం కట్టారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల పూజ మాణిక్యం మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించి గెలిపించిన నా గ్రామ ప్రజలకు ప్రతి ఇంటి బిడ్డగా మీ సమస్య నా భుజాల పైన వేసుకొని కష్టసుఖాలు తోడుంటానని ఎర్రర్ పూజ మాణిక్యం అన్నారు. సర్పంచిగా నాకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికై త్రిష మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆశీస్సులు తీసుకొని మన మన గ్రామ అభివృద్ధికై తోడ్పడ్తానని ఎర్రోళ్ల పూజ మాణిక్యం అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపించిన నా గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు.

# కోటి 45 లక్షల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభం.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్.**

పుల్లంపేట మండలం ఆర్ రాచపల్లి మీదుగ గారాల మడుగు పంచాయతీ మల్లూరు పల్లె వరకు కోటి నలభై ఐదు లక్షల వ్యయంతో తారు రోడ్డు మరియు సిమెంట్ రోడ్డు పనులకు శనివారం భూమి పూజ కార్యక్రమం కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ ఈ పనులకు శ్రీకారం చుట్టారు, అనంతరంముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని



తెలిపారు.ప్రజలు, విద్యార్థులు, కార్మికులు సులభంగా రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రహదారుల అభివృద్ధి పనులు పూర్తయితే ఈ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, ఆర్థిక-సామాజిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేస్తూ, అధికారులు మరియు కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అరవ శ్రీధర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు పంచాయతీరాజ్ అధికారులు మండల అభివృద్ధి అధికారులు కూటమి నేతలు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మిక,కర్షకులకి,బడుగు బలహీన వర్గాలకు సిపిఐ అండ దండ

## --సిపిఐ జెండాకు వందేళ్ళు

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**

భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ద కాలంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత సిపిఐ కి ఉందని సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ అన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో గొట్టులు బీడు లోనీ రాఘవేంద్ర నగర్ లో సిపిఐ శత వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ ఎగురవేశారు. పెద్దబావి దగ్గర సిపిఐ జెండా ను సిపిఐ సీనియర్ నాయకులు దాదావలి ఎగిరివేశారు. అనంతరం సిపిఐ నాయకులు వీరేష్, విజయేంద్ర, యు. ఈరమ్మ,,సమీఉల్లా, మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న కాన్పూర్ (ఉత్తరప్రదేశ్) గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) ఆవిర్భవించి గడిచిన 100 ఏళ్ళ కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సీపీఐ ప్రతీకగా నిలిచిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్టు చేసి మీరట్ కుట్ర కేసుల్లాంటి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్దాల పాటు జైళ్ళలో పెట్టారన్నారు. స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసిందన్నారు..రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక,



ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు. ఈ విప్లవాత్మక, సాహసోపేతమైన ప్రస్థానం ఇప్పుడు 101 వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని వేలాదిమంది కార్మికులను చైతన్యం చేసి స్వాతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుంది అని



కొనియాడారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు వాణి, రాములమ్మ,ఈరమ్మ, రేణుక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, రజియా, ఈరమ్మ మాబి, మునెమ్మ, నరసింహులు, వీరాంజిగౌడ్, వీరేష్, రాములమ్మ, సావిత్రమ్మ, ఆసంబి, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**



ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ... క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. జాతర వంటి పవిత్ర సందర్భాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం సాంస్కృతిక, సామాజిక ఐక్యతకు దోహదపడుతుందన్నారు. మా తండ్రి బీవీ మోహన్ రెడ్డి గారిని స్మరించుకుంటూ, వారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలు యువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ భవన్ కు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన యం.యం.డి.ఇమామ్



**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఐఏఎస్ గారితో మర్యాద పూర్వకంగా కలిసి నగరంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, మైనార్టీ భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయింపు కోరుతూ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (మైనార్టీ) సభ్యుడిగా వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (యం.యం.డి.ఏ) ద్వారా మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్తూ అనంతపురంలో అత్యధికంగా మైనార్టీ జనాభా ఉన్న ప్రాంతం. మైనారిటీ ప్రజల సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఉద్యోగ శిక్షణ తరగతుల అవసరాలను తీర్చడానికి ఒక కేంద్రంగా మైనారిటీ భవనం ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ భవనం ద్వారా జిల్లాలో మైనారిటీ యువతకు శిక్షణ, వృత్తి విద్యా కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, మతపరమైన కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం సరైన స్థలం, సమావేశ స్థలం లేకపోవడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తూ నగరంలో మైనారిటీ భవన్ నిర్మాణం కోసం తగిన స్థలాన్ని కేటాయించి, రాష్ట్ర ప్రభుత్వం తరపున మైనార్టీ భవన నిర్మాణాన్ని చేపట్టే దిశగా సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు చేపడితే జిల్లాలో భవన్ నిర్మాణం చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కూటమితో పల్లెలకు పండుగ

**గత ఐదేళ్లలో పంచాయతీలను గ్రామాలు నాశనం**

**పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**రుద్రంపేట పంచాయతీ విశ్వశాంతి నగర్ లో సి.సి రోడ్ల నిర్మాణం భూమిపూజ**

**గ్రామపంచాయితీలకు పుష్ కార్ట్స్, డస్ట్ బిన్ లు పంపిణీ**



**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే.. గ్రామాలకు పండుగ వచ్చిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతి నగర్ లో 36 లక్షలు ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ముందుగా కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానికులు, టిడిపి నాయకులతో కలిసి సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. అలాగే అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలకు స్వచ్ఛభారత్ ద్వారా "స్వచ్ఛ భారత్ మిషన్" ద్వారా గ్రామపంచాయితీలకు పుష్ కార్ట్స్ , డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. స్థానిక 3వ సచివాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో పంచాయతీలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సైతం అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దారి మళ్లించారని విమర్శలు చేశారు. కనీసం వీధిలైట్లు వేసే పరిస్థితి కూడా గత ప్రభుత్వంలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని. ఇప్పటికే పంచాయతీలకు అనేక నిధులు వచ్చాయన్నారు. ఒక రుద్రంపేట పంచాయతీలోనే 2కోట్ల 92 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేసినట్లు చెప్పారు. 4పంచాయతీల్లో 10 కోట్ల రూపాయలతో రోడ్లు వేశామన్నారు. ఇప్పుడు 15 వ ఫైనాన్స్ నిధుల ద్వారా పెద్ద ఎత్తున డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 4పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో వర్షం వస్తే కాలనీల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చేదన్నారు. దీనికి కేవలం ఒక నెలలోనే పరిష్కారం చూపించామని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ నాలుగు పంచాయతీల్లో చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, టిడిపి నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సుధాకర్ నాయుడు, గోపాల్ గౌడ్, భక్తవస్తలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఉప్పర ఆది, వెంకటరాముడు, నాఘభూషణ, శ్రీనివాస్ రెడ్డి, అంజి, ఎస్ఎం భాష, నాగ, అర్షద్, సుభహాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరి వైపు.




--మున్సిపల్ చైర్మన్ పీఠం గందరగోళం.
-జోగిపేటలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది.
-కౌన్సిలర్ బరిలోకీ యువకులు.
-బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన నాయకులకా.
-కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేసిన నాయకులకా.

**అందోల్ డిసెంబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్)**అందోల్ నియోజకవర్గం సర్పంచ్ ఎన్నికలు ముగుశాయి . ఇలా అవి అయిపోగానే మున్సిపల్ ఎన్నికల వేడి జోరుగా వేలుగులోకి వచ్చింది . ఇప్పుడు ఆందోల్ జోగిపేటలో మున్సిపల్ చైర్మన్ పీఠంపై బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన నాయకులక.
లేక కాంగ్రెస్ కోసం కష్టపడ్డ నాయకులక అనే విషయం గందరగోళంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఇంత వేడి వేడిగా వినిపిస్తున్న గుసగుసలకు ప్రజలు ఇచ్చే తీర్పు ఎవరి వైపు ఉంటుందో ప్రజా క్షేత్రంలో తెలుసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉన్నది ఎవరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తారు. ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడి వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు .అది ఎవరు అనేది ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పును బట్టి అర్థమవుతుంది.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం
## : యువనేత గుమ్మనూరు ఈశ్వర్




**గుత్తి డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం గాజులపల్లి గ్రామం నందు టిడిపి గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ 8 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి గాజులపల్లి గ్రామం నందు భూమి పూజ చేయడం జరిగింది . ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని చెప్పారు అదేవిధంగానే గుంతకల్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పటికే శ్రీకారం చుట్టడం జరిగిందని 15వ ఆర్థిక సంఘం నిధులలో భాగంగా ఈరోజు గాజులపల్లి గ్రామంలో 8 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఎంపీటీసీ నారాయణస్వామి మండల అధ్యక్షులు లక్ష్మీ రంగయ్య మండల కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్ డీలర్ హనుమంత్ రెడ్డి ఆదినారాయణ భాస్కర్ రామాంజనేయులు సనుముకేంద్ర రంగారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# బెల్ట్ షాపులకు అనుకూలంగా ప్రవర్తిస్తున్న జోగిపేట ఆప్కారి సిఐ సాగర్ రెడ్డి

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్ )**




ఆందోల్ నియోజకవర్గం లో పలు మండల కేంద్రాలలో పలు గ్రామాలలో అనేకంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలవడం దానిలో భాగంగా పని చేస్తే గాని పూట గడవని పరిస్థితిలో ఉన్న గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా వినిపిస్తున్న సందర్భాల్లో భాగంగా గ్రామంలో కష్టపడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో దిక్కుతోచని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు అయోమయమైన పరిస్థితికి దిగజారా రు గ్రామంలో ఉన్న చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ ఒకే తాటిలో చూడడం ఇది పెద్ద సమస్యగా గ్రామాలలో అవతరించింది దీన్ని అరికట్టాలంటే గ్రామాలలో ప్రతి సమస్యపై అందర్నీ కలిసి మెలిసి ఉండేలా బాధ్యత తనపై ఉంటది

# గొర్రెల మందపై దూసుకొచ్చిన ఇసుక టిప్పర్

**గుత్తి డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్ )**




అనంతపురం జిల్లా గుత్తి మండలం కొత్తపేట గ్రామం కి చెందిన కిట్టప్ప సంజప్ప, రామాంజనమ్మ, లక్ష్మీదేవి లా గొర్రెల మందపై ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే 20 గొర్రెలు మృతి చెందాయి మిగతా 10 గొర్రెలకు తీవ్రంగా గాయాలయ్యాయి గొర్రెల మంద కాపర్లు కన్నీరు మున్నీరయ్యారు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి గొర్రెల కాపరుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకున్నారు

## జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన
# జీవో 252 ను వెంటనే సవరించాలి

**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్ )**




సంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే H 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ఆందోళన దిగారు. అనంతరం ఆడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ..
గత ప్రభుత్వ హయాంలో లో 23 వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని... ఇప్పుడు అది రద్దు చేసి.., స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు.
గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో... అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు, సర్పంచ్ లకు, పార్టీ కార్యకర్తలకు ఇచ్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని కోరారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.
కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు
ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటెటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే H 143 జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, రాష్ట్ర నాయకులు దారాసింగ్ సిహెచ్ పరశురాం, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, కరుణాకర్ రెడ్డి, క్రాంతి, నగేష్ గౌడ్, శ్రీకాంత్, అమృతం, ప్రదీప్ గౌడ్, రాఘవరెడ్డి, నారాయణ, పవన్, కుమార్ గౌడ్, శ్రీనివాస్, పెంటయ్య, భగత్, పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారు.

# నయాగర ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రారంభించిన మహమ్మద్ ముర్వాజ్, సమద్ లు -జలపాతాల నయాగర కొత్త ప్రపంచం**

**నగరవాసులు ఆహ్లాదకరంగా గడిపేందుకు ఏర్పాటు -చల్లటి సాయంత్రం వేళ ఉత్సాహంగా ఉల్లాసంగా**






**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
కృత్రిమ జలపాతాలను ఏర్పాటుచేసి నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నయాగర ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పిల్లలు, వృద్ధులు, కుటుంబ సభ్యులతో కలిసి మానసిక ఉల్లాసంతో కూడిన కృత్రిమ జలపాతాలను కనువిందు చేస్తూ సేదతీరేలా ఏర్పాటు చేయడం జరిగింది. జలపాతం జాలువారితూ చూపరులను కనువిందు చేస్తుంది. చల్లటి సాయంత్ర వేళ సందర్శించి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపి మానసిక ప్రశాంతతను పొందే విధంగా రూపొందించారు. అనంతపురం రుద్రంపేట రిజిస్టర్ కార్యాలయం పక్కన నయారా జలపాతం ఎగ్జిబిషన్ ను మహమ్మద్ ముర్వాజ్, సమద్, కాలికట్ ఫక్రుద్దీన్ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. శనివారం సాయంత్రం ఫక్రుద్దీన్ స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ముందుగా చూడడానికి వచ్చినటువంటి మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆడపడుచులకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**సయ్యద్ ఆలోచన విధానంతోనే నయాగరా ప్యాలస్ ఎగ్జిబిషన్ నిర్మాణం**

ఈ సందర్భంగా కాలికట్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ను ఒక నూతన ఆలోచనతో నగర ప్రజల కోసం ఒక కొత్త వెరైటీ ఉండాలనే ఉద్దేశంతో అతి భారీ వ్యయంతో కృత్రిమ జలపాతాలను క్రొంగొత్త అందాలు, వివిధ రంగురంగుల జలపాతాలను ఏర్పాటుచేసి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9:30 వరకు ఉంటుందని తెలిపారు. ఎఫ్.కె నయాగరా ప్యాలెస్ ను నిర్మించడం తమకెంతో ఇష్టమని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా నయాగర ప్యాలెస్ అనేది
అమెరికా, కెనడా బోర్డర్ లో ఉండేదని అలాంటిది మనం అంత దూరం ప్రయాణం చేయలేమని, అక్కడ ఉన్నటువంటి వాతావరణం జలపాతాలు ఉంటాయనే ఉద్దేశంతో సయ్యద్ ఆలోచన విధానంతోనే నయాగరా ప్యాలస్ ఎగ్జిబిషన్ నిర్మించడం జరిగిందన్నారు.
కేవలం ఈ ఎగ్జిబిషన్ పిల్లలు, విద్యార్థులు, వృద్ధులు
కుటుంబ సభ్యులు కలిసి ఆహ్లాద వాతావరణంలో సేద తీరాలనే ఉద్దేశంతో తీర్చిదిద్దామన్నారు. అనంతపురం చుట్టుపక్కల ప్రజలు, పుర ప్రజలు అందరూ వచ్చి చూసి ఆనందించాలన్నారు. నయాగరా ఎగ్జిబిషన్ ను దాదాపు రెండు నెలలుగా కష్టపడి నిర్మించమన్నారు. ఈ నయాగార ప్యాలెస్ ను ప్రతి ఒక్కరు చూసి ఆనందించాలని అన్ని విభాగాలలో సెల్ఫులు దిగి తమ సంతోషాన్ని పంచుకోవాలన్నారు. ప్యాలెస్ లో ఒక్కసారి అడుగుపెడితే అనంతపురం మరిచి మనం వేరే దేశంలోనేమైనా ఉన్నామా అనేటట్లు ఉంటుందని తన ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతపురం ప్రజలను దృష్టిలో పెట్టుకుని మంచి మంచి కాన్సెప్టతో ఎప్పుడూ ముందుంటామని, దానికి తగ్గట్టుగా అనంతపురం ప్రజల ఆశీర్వాదం తమపై ఉండాలని కోరారు.



**నగరంలో అమెరికా, కెనడా లాంటి జలపాతాలు**

సాయంత్రం నాలుగు గంటల నుండి ఎగ్జిబిషన్ ప్రారంభం కానుందని వాటిలో పిల్లలకు సంబంధించి టాయ్స్ షాప్ లు ఉన్నాయని తెలిపారు. అందులో భాగంగా పెద్దలకు జువెలరీ, గృహోపకరణాలు, బ్యాగులు, చెప్పులు ఇలా వివిధ రకాలైన వస్తువులు ఉన్నాయని తెలిపారు.
ప్రత్యేకంగా పిల్లలు ఆడుకోవడానికి ట్రైన్, జంపింగ్ చేయడానికి, బోటింగ్ చేయడానికి, హార్స్, జీప్స్, జాయింట్ మాల్, బ్రేక్ డాన్స్, కొలంబో, ట్రాగన్ ట్రైన్, బస్ లు మొదలైనవి ఉన్నాయని తెలిపారు. నయాగరా ఎగ్జిబిషన్
ను నగర ప్రజలు తిలకించాలని, అమెరికా, కెనడా లాంటి జలపాతాలను ఎగ్జిబిషన్లో చూడొచ్చని సూచించారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ, ఖాదర్ భాషా, సయ్యద్, రెహమాన్, నిఖిల్, షాకీర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేకా టీడీపీ జెండా దిమ్మెను కూలుస్తారా

**జెండా దిమ్మె కూల్చివేతపై టీడీపీ శ్రేణుల ఆగ్రహం -ఆందోళనకు దిగిన మైనార్టీ నేతలు.. 2టౌన్ లో ఫిర్యాదు**

**మీ రప్ప రప్పాలు ఈ ప్రభుత్వంలో నడవవన్న టీడీపీ నాయకులు**

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ జెండా దిమ్మెను కూలుస్తారా అంటూ వైసీపీ నాయకులపై మైనార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గుల్జార్ పేటపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా గుల్జార్ పేటలో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఇక్కడ రోడ్డు నిర్మాణానికి ఏమాత్రం అడ్డులేనపట్టికీ అక్కడున్న తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను స్థానిక వైసీపీ కార్పొరేటర్ ముంతాజ్ బేగం కుమారుడు దాదు జేసీబీతో ధ్వంసం చేయించారు. దీనిని స్థానికంగా ఉన్న టీడీపీ మైనార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వినకుండా జేసీబీతో ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారు. విషయంలో అర్బన్ టీడీపీ నాయకులు, స్థానికంగా ఉన్న మైనార్టీలతో కలిసి ఆందోళనకు దిగారు. వైసీపీ చర్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం



చేశారు. దౌర్జన్యాలకి పాల్పడిన వైసీపీ నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నాయకుల్ని శాంతింపజేశారు. అనంతరం వారు ఈ ఘటనపై టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కక్ష పూరితంగా, విద్వేషాలు రెచ్చగొట్టిలా వ్యవహరించిన నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. వైసీపీ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారన్నారు. తమ నాయకుడి చెప్పినట్టుగా రప్పా రప్పా అంటూ రెచ్చిపోతున్నారని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే ప్రభుత్వం ఇలాంటివి ఉపేక్షించవన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కక్షలు కార్పణ్యాలు లేకుండా ఉండాలని ఆదేశించారని.. అందుకే తాము మౌనంగా ఉన్నామన్నారు. ఇలాంటి పనులు చేస్తే రెచ్చగొట్టాలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు కొనంకి గంగారాం, ఫిరోజ్ అహ్మద్, సైఫుద్దీన్, ముస్తాక్, పూల భాష, సుధాకర్ యాదవ్, కేశవ్ నాయుడు, సరిపుటి రమణ, సాకే లక్ష్మీనరసింహ, చేపల హరి, రాయల్ మధు, తొండపునాటి రమేష్, మోహన్, జోగి రాజేంద్ర, తాజుద్దీన్, కృష్ణం రఘు, గోపాల్ గౌడ్, శివ, నాగార్జున, కరీం, మణికంఠబాబు, రియాజ్, రామ్మోహన్, ఖలందర్, దాడి మల్లికార్జున, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

**కే.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన షెడ్డును ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. నగరంలోని కే.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గౌరవం, మర్యాదలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఎంత కష్టపడితే అంత ఫలితం వస్తుందని పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో



చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు తన ఎంపీ నిధులను వినియోగిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు.
అంతకుముందు కళాశాలలో షెడ్డును నిర్మించేందుకు నిధులు కేటాయించినందుకు ఎంపీ బస్తిపాటి నాగరాజును కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ లాలెప్ప, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రభు చరణ్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి పెండింగ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

## -ఆప్షన్3 కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కఠిన ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
జిల్లాలో ఆప్షన్3 కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఉగాది నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కాంట్రాక్టర్లను ఆదేశించారు. మొత్తం 10,034 ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న 6,000 ఇళ్ల నిర్మాణాలు నిర్దిష్ట గడువులో పూర్తవ్వాలన్నారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆప్షన్3 హౌసింగ్ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 4,794 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.ఆప్షన్3 కింద నిర్మించిన ఇళ్లలో 2,522 ఇళ్లలో నిర్మాణ లోపాలు గుర్తించామని, అందులో 868 ఇళ్ల లోపాలను ఇప్పటికే సరిచేశామని తెలిపారు. మిగిలిన ఇళ్ల లోపాలను వారం రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.సమీక్ష సమావేశానికి హాజరు కాని ఆప్షన్3 కాంట్రాక్టర్లు



సోమవారం జరిగే సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ఉగాది నాటికి పూర్తి చేయవలసిన ఇళ్లను ఫిబ్రవరి 10 నాటికే పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ లేదా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సమీక్షలో పాల్గొన్న ఆప్షన్3 కాంట్రాక్టర్లు ఎన్ఆర్ఈజీఎస్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరగా, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చిరంజీవి, ఆప్షన్3 కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఉత్తీర్ణతలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

## ప్రతి విద్యార్థి 85 శాతం పైగా మార్కులు సాధించాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**
పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు. పదవ తరగతి ఫలితాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలను మెంటార్ పాఠశాలగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కర్నూలు నగరంలోని ఏ క్యాంప్‌లో ఉన్న ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమై పదవ తరగతి పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక దశ అని, ఈ సమయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలపై అనవసర ఒత్తిడి పెట్టకుండా ఇంట్లో చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. సిలబస్ పూర్తయ్యిందని, మిగిలిన మూడు నెలల్లో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకునేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు.విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల సూచనల ప్రకారం చదువుకోవాలని, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేయాలని చెప్పారు. అలాగే పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పోషకాహారం అందించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం,



మానసిక ధైర్యం కల్పించడం తల్లిదండ్రుల బాధ్యతగా పేర్కొన్నారు.100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు అప్పుడప్పుడు వచ్చి పిల్లల చదువు, భోజన వసతులను పరిశీలించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రతి విద్యార్థికి 85 శాతం పైగా మార్కుల లక్ష్యంపదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ పాఠశాల నుంచి ప్రతి విద్యార్థి 85 శాతం పైగా మార్కులు సాధించడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ నిర్వహించే యూనిట్ టెస్టుల్లో 20 మార్కులకు కనీసం 15 మార్కులు పైగా సాధించాలని సూచించారు. ఏ ప్రశ్నకు సమాధానం రాయలేకపోతే మరుసటి రోజు ఆ ప్రశ్నను పదే పదే రాయాలని విద్యార్థులకు సూచించారు. ఆదివారం రోజుల్లో కూడా



కష్టపడి చదవాలని హితవు పలికారు.హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌లలో విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను పేర్కొన్నారని, వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని తెలిపారు. ఉపాధ్యాయులు వంద రోజుల ప్రణాళికను కట్టుదిట్టంగా అమలు చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పాఠాల బోధన, మధ్యాహ్న భోజన నాణ్యతపై విద్యార్థులను కలెక్టర్ ఆరా తీశారు. అన్నం, కోడిగుడ్డు, సాంబార్‌లో కూరగాయలు సరిగా ఉడకడం లేదని విద్యార్థులు తెలియజేయడంతో వంటగదిని పరిశీలించారు. భోజనం రుచిగా, శుచిగా, మెనూ ప్రకారం వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ సుధాకర్, హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 29న ప్రజల అర్జీలకు పరిష్కారం.

**జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహణ.**

**7 విభాగాల్లో సేవలు ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్ల హాజరు.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**నంద్యాల, డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 29వ తేదీ సోమవారం రోజున కలెక్టరేట్ ఆవరణలో జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో మొత్తం 7 రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్లినిక్స్‌లో ప్రజల నుంచి రెవెన్యూ సంబంధిత అర్జీలను స్వీకరించి, వాటిని నమోదు చేసి, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామన్నారు. ఇందుకోసం సంబంధిత విభాగాలకు చెందిన ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్లు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్‌ను ఈ విధంగా విభజించి నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. రెవెన్యూ క్లినిక్ 1 : రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించిన సమస్యలు.



రెవెన్యూ క్లినిక్ 2 : అడంగల్ సవరణలకు సంబంధించిన అంశాలు.
రెవెన్యూ క్లినిక్ 3 : 22ఎ, చుక్కల భూముల క్రమబద్ధీకరణ సంబంధిత సమస్యలు.
రెవెన్యూ క్లినిక్ 4 : అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించిన అంశాలు.
రెవెన్యూ క్లినిక్ 5 : రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ కేసులు.
రెవెన్యూ క్లినిక్ 6 : సర్వే, రీ-సర్వేకు సంబంధించిన సమస్యలు.
రెవెన్యూ క్లినిక్ 7 : దేవాదాయ, వక్ఫ్ భూముల సమస్యలు.
ఈ రెవెన్యూ క్లినిక్స్‌లో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ప్రత్యేక అర్జీలను నేరుగా సమర్పించవచ్చని, అర్జీల స్వీకరణతో పాటు నమోదు ప్రక్రియ కూడా జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లను వెంటనే నియమించాలి

## ఓటర్ల జాబితా శుద్ధికి రాజకీయ పార్టీల సహకారం కీలకం

## : జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ. సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 27)**ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవెల్ ఏజెంట్లను (బి ఎల్ ఎ లు) వెంటనే నియమించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా మార్పులు, చేర్పుల ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులకు (బి ఎల్ ఓ లు) పూర్తిస్థాయిలో సహకరించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు.శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా బి ఎల్ వో లు బి ఎల్ ఏ ల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. ఓటర్ల జాబితాలో అస్పష్టమైన ఫోటోలు, సంబంధం లేని నమోదులు తొలగించడంలో బూత్ లెవెల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఓటర్ల మ్యాపింగ్‌లో కర్నూలు జిల్లా రాష్ట్రంలో 14వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం 47.90 శాతం పూర్తైందని కలెక్టర్ వెల్లడించారు. జనవరి చివరి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 85 శాతం మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు బి ఎల్ ఓ లను సస్పెండ్ చేసినట్లు పేర్కొంటూ, తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బి ఎల్ వో ల జాబితాను రాజకీయ పార్టీలకు అందజేయాలని, అలాగే రాజకీయ పార్టీల నుంచి బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలు సేకరించి సంబంధిత బి ఎల్ వో లకు అందించాలని డీఆర్‌ఓను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా డీఆర్‌ఓ వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ, ఓటరు నమోదు కోసం నిర్దేశిత ఫారంతో పాటు మంచి నాణ్యత కలిగిన కలర్ ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. జూనియర్ కాలేజీల్లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు.అంతకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ చేపడుతున్న భద్రతా చర్యలను తనిఖీ చేశారు.ఈ సమావేశంలో డీఆర్‌ఓ వెంకటనారాయణమ్మ, బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరపున గట్టు అన్వేష్, జనసేన పార్టీ తరపున తల్లా మంజునాథ్, బీజేపీ పార్టీ తరపున పి.టి. సాయి ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి మందిరంలో

# భగవాన్ సత్యసాయి బాబా వ్రతము.



**గుత్తి :డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో గుత్తి పట్టణం లోని బసవేశ్వర సర్కిల్ లోని భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితిలో మందిరంలో సత్యసాయి వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది.భగవాన్ సత్య సాయిబాబా వారు ప్రపంచంలో శాంతి, సత్యం, అహింస అనే భావన కలిపించడం లో సక్సెస్ అయ్యారు.అందుకే దాదాపు 50 దేశలల్లో పెద్ద సంఖ్యలో



భక్తులు కలిగి ఉన్నారు. ఉదయం నుంచి సత్య సాయికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కన్వినర్ రమణ మాట్లాడుతూ బాబాను కొలిచిన వారికి అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు కలిగి ఉంటారని, అందరూ బాగుండాలి, అందులో మనము ఉండాలన్న భావన ప్రతి మానవునికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎంవి రమణ, వసుంధరమ్మ, దేవేంద్రయ్య దంపతులు, రాజేంద్ర దంపతులు ఇంకా సాయి భక్తులు అందరూ పాల్గొనడం జరిగింది. సత్యనారాయణ స్వామి వ్రతం లాగే శ్రీ సత్య సాయి వ్రతాన్ని నిర్వహించుకోవడం చాలా పుణ్యదాయకమని ఈ సందర్భంగా కూడా పురోహితులు నాగరాజు పేర్కొన్నారు.

# తైక్వాండో జిల్లా స్థాయి విజేతలకు అభినందన.

## క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన క్రీడలలో విజయానికి కీలకం

## : డాక్టర్ రవి కృష్ణ.




**నంద్యాల, డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల జరిగిన నంద్యాల జిల్లా స్థాయి తైక్వాండో ఓపెన్ టోర్నమెంట్ లో, కోచ్ లు సర్దార్, షానవాజ్ ల దగ్గర శిక్షణ పొంది విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులను నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అభినందించారు.సర్దార్ అలీ ఖాన్, షానవాజ్ శిక్షణలో తర్ఫీదు పొందిన ఎస్ డి ఆర్ స్కూల్, బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బాల అకాడమీ, ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్, జ్యోతిర్మయి పాఠశాల, శ్రీ చైతన్య స్కూల్, ఉస్మానియా ఇంగ్లీష్ మీడియం స్కూల్, మున్సిపల్ హై స్కూల్ లకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచి పతకాలు అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం ఇనుమడిస్తుందని అన్నారు. క్రీడలలో విజయం సాధించడానికి మంచి కోచ్ ల పర్యవేక్షణలో క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన కీలక పాత్ర వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు భవిష్యత్తులో రాష్ట్రస్థాయి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనేక సంవత్సరాలుగా తైక్వాండో లో శిక్షణ ఇస్తున్న కోచ్ లు సర్దార్, షానవాజ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# బిల్లుల మంజూరు కోసం వినతి పత్రం





**మల్లాపూర్ డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు మల్లాపూర్ లోని పాఠశాలలలో మూడేండ్ల క్రితం జరిగిన తరగతి గదుల మరమ్మతులు, కొత్త గదుల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు రాకపోవడంతో అవస్థలు పడుతున్నామని, అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగు రామాగౌడ్, వేల్పుల గంగారెడ్డి పాల్గొన్నారు.

# రాయికల్ ప్రభుత్వ వైద్యురాలిగా పదవి చేపట్టిన అఖిల గౌడ్ ను సన్మానించిన

## ఎలగందుల శ్రీనివాస్ గౌడ్ పట్టణ గౌడ సంఘ అధ్యక్షులు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలో లో వైద్యురాలిగా డాక్టర్ గా అఖిలా గౌడ్ కు రాయికల్ పట్టణ గౌడ్ సన్ సంఘం అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్ సాల్వాతో సత్కరించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన గౌడ కులం నుండి మీరు మండల ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఆమె మొట్టమొదలు రాయికల్ లొపదవి బాధ్యతలు స్వీకరించిన రామన్నపేట్ మం మల్యాల గౌడ ముద్దుబిడ్డ డా. అఖిల గౌడ్ కు రాయికల్ పట్టణ గౌడ సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, గోప సంగం అధ్యక్షుడు బత్తిని నిరంజన్, సుధ వేణి మురళి, మోసరపు సంతోష్, పొన్నం శ్రీకాంత్, మోసరపు విజయ్, కైరం రమణ, మోసారపు రాజు, పొన్నం తిరుపతి, మొగిలి పాక మహేష్, కార్యవర్గము అభినందనలు తెలిపారు

# జగిత్యాల జిల్లాలో చైనా మంజా నిషేధం

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లాలో చైనా మంజా పూర్తిగా నిషేధించబడిందిప్రజల,పక్షుల భద్రత & పర్యావరణ సంరక్షణ కోసం ఈ నియమాన్ని కఠినంగా అమలు చేస్తున్నాం అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారుజిల్లాలో చైనా మంజాను అమ్మినా కొన్నా లేదా ఉపయోగించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయనిఎక్కడైనా చైనా మంజా విక్రయం లేదా నిల్వ ఉన్నట్లు కనిపిస్తే ఆలస్యం చేయకుండా 8712672000 నంబర్‌కు డయల్‌బి100 కి కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని మీ సమాచారం ఒక జీవితాన్ని కాపాడవచ్చని ఎస్పీ అన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం పాపన్నపేట మండలంలోని ఏడుపాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ అధికారులు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వనదుర్గా మాత కు ప్రత్యేక పూజలు చేసి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్...., ఆలయ ఈవో.. అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాట్లవాయి నారికేల గురుస్వామి ఇంట్లో పడిపూజ







**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి నారికేల గురుస్వామి చిట్యాల మల్లేశం స్వగృహంలో వైదిక మునుగోటి సత్యనారాయణ శర్మ సాయి సుధీర్ శర్మ వారి ఆధ్వర్యంలో గణపతి పూజ సుబ్రహ్మణ్యస్వామి పూజ మహా కలిశాభిషేకం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో చెంగల్ గంగాధర్, శ్రీరాముల సత్యనారాయణ, సింగని రమేష్, రాచకొండ వెంకటేష్, రాచకొండ సునీల్, కైరం సత్యం, ఇల్లందుల శ్రీనివాస్, మచ్చ శ్రీధర్ మోసారపు సంతోష్, అనుపురం లింబాద్రిగౌడ్, రాములు, మచ్చ సుధాకర్, మచ్చ సందీప్, మచ్చ సుదర్శన్, రాజు,మరియు స్వాములు కళాబృందం గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జగిత్యాల వైద్యాధికారి ఆకుల శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గుండెపోటుతో మరణించిన వార్త తెలియగానే మాజీ మంత్రి జీవన్ రెడ్డి హుటాహుటిన డాక్టర్ శ్రీనివాస్ ఇంటికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించరు వారి కుటుంబ సభ్యులను హోదార్చి ప్రగాఢ సానుభూతినీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు

# జగిత్యాల జిల్లా 108 సిబ్బందికి రి ట్రైనింగ్ క్లాసులు



**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా 108 సిబ్బందికి రీ ట్రైనింగ్ క్లాస్ లు కరీంనగర్ జిల్లా డీమ్& హెచ్ ఓ ఆఫీస్ లో జగిత్యాల జిల్లా మేనేజర్ ఐలయ్య ఇన్స్ట్రక్టర్ టీ సుమన్ గారి ఆధ్వర్యం లోక్లాస్ లొ పాల్గొన్నారు ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ క్లాసుల్లో అన్ని విధాల సలహాలు ఇవ్వడం జరిగిందని సుమన్ తెలిపారు

## ఇటిక్యాల సర్పంచ్ నీరేటి శ్రీనివాసును

# శాలువాతో సన్మానించిన ఎమ్మెల్సీ రమణ



**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్):**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ ను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ ఇటిక్యాల అభివృద్ధి పనుల కోసం నిధులు కావాలని కోరారు ఆయన సానుకూలంగా స్పందించారు అనంతరం శ్రీనివాసును ఎమ్మెల్సీ ఎల్ రమణ శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ నా పరంగా అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కడార్ల చంద్రశేఖర్, నాయకులు రుక్కు భాయ్, కోడిపెల్లి స్వామి రెడ్డి, సామల్ల మధు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల- మెట్పల్లి మధ్యన ఘోర రోడ్డు ప్రమాదం

## భార్య భర్తలు మృతి చిన్నారి క్షేమం!!







**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం చౌల మద్ది గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది కొండగట్టు అంజన్న దర్శనం చేసుకుని తిరిగి కారులో వెళు తుండగా లారీ ఢీకొని ఇద్దరు దంపతులు స్పాట్లోనే చనిపోయారు. కారులో వెనుకాల ఉన్న కూతురు కోటగిరి కీర్తన పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఆమెను ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిసింది వీరు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ దగ్గర మంథని గ్రామానికి చెందిన కోటగిరిమోహన్ లావణ్య గా గుర్తించామన్నారు కోరుట్ల మెట్‌పల్లి జాతీయ రహదారిపై కాసేపు ట్రాఫిక్ అంతరాయం అవ్వగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్లియర్ చేశారు

# కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులకు సన్మానం

## హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు











**రాయికల్ పట్టణం డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్పంచుల సన్మాన కార్యక్రమంలోరాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు వివిధ హోదా లొ ప్రజా ప్రతినిధులు సర్పంచులను ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సాలవాలతో సత్కరించారుఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామపంచాయతీ సర్పంచులు అనేది స్వయం ప్రతిపత్తి ప్రభుత్వం అనేది వారి దయ దక్షన్యాల పైఆధారపడకుండా అభివృద్ధిలో చట్టసభకు ఎంపికైన ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం అవసరం కానీ ఆనాడు రాజీవ్ గాంధీ 73 వ రాజ్యాంగ సవరణ చేపట్టిన సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహిస్తే సరిపోదు నిధులు కూడా కేటాయింపు చేయాలి అని గ్రామ పంచాయతీలకు నిధులు వచ్చే విదంగా రూపకల్పన చేశారు అని అన్నారు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, డంపింగ్ యార్డులు నిధులు ఉపాధి హామీ పథకం ఆధారం అయ్యాయిగ్రామీణ నిరుపేదలకు వరంగా మారిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరి కాదుకేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపు నిబంధనలతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతుందికేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరు మార్చిశ్రీరాముడు ప్రజలందరికీ ఆరాధ్య దైవం.. ఆదర్శమూర్తిశ్రీరాముడి పేరును రాజకీయాలకు మూడివేయడం సరి కాదుమహాత్మ గాంధీ చివరి శ్వాసలో కూడా హే రామ్ అన్నారని గుర్తు చేశారు కలియుగంలో శ్రీరాముడి భక్తుడు అయిన మహాత్మ గాంధీ పేరును తొలగించడం ఏమిటి అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు గ్రామంలో ప్రధానంగా చేయవలసిన పనులు మురికి కాలువలు శుభ్రపరచడం నీటి సమస్య తీర్చడం విద్యుత్ దీపాలను సమకూర్చడం నూతన పాలకవర్గం ముఖ్యంగా వీటిపై దృష్టి పెట్టాలి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చాలని అన్నారుప్రభుత్వానికి పేరు వచ్చేది కూడా సర్పంచుల తోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకువచ్చే దిశగా సర్పంచులు ముందుకు వెళ్ళాలి అని జీవన్ రెడ్డి అన్నారు

# హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !




**డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమర్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి.బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్సా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు.విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హడీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హడీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళు లర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

## పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్

హైదరాబాద్,**డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్



సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

## వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

న్యూఢిల్లీ, **డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**




మీడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ పక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక పక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి

## టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు

తిరుపతి, **డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**



తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టిటిడి ప్రకటన చేసింది. శ్రీవాణిజ టిక్కెట్లను రద్దు చేశారు. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శాలు మాత్రమే ఉంటాయి. ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న తెలిసిందే. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ...ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# జగన్ ఫ్లెక్సీకి మళ్లీ జంతుబలి..

## ఏడుగురిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

**మేకపోతును బలి ఇచ్చి.. ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసిన వైసీపీ శ్రేణులు**

**చోడవరం గ్రామంలో ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**దీని వెనుక ఎలాంటి ఉద్దేశాలు ఉన్నాయనే కోణంలో విచారణ**



చోడవరం **డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వైసీపీ శ్రేణులు హద్దులు దాటి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారి తీసింది. నిన్న రాత్రి వైసీపీ అధినేత జగన్ ఫ్లెక్సీ ముందు మేకపోతును బలి ఇచ్చి, ఆ రక్తంతో ఫ్లెక్సీకి అభిషేకం చేయడం తీవ్ర సంచలనంగా మారింది. '2029 గంగమ్మ జాతర రప్పారప్పా' అంటూ వీరు నినాదాలు చేశారు. అంతేకాదు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడం మరింత వివాదాస్పదమైంది. ఈ వీడియోలు వైరల్ కావడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.విషయం తీవ్రతరమవడంతో ఈ ఉదయం తూర్పుగోదావరి పోలీసులు చోడవరం గ్రామానికి చేరుకున్నారు. ఘటనకు సంబంధించి ఏడుగురు వైసీపీ నేతలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీడియోలు చిత్రీకరించిన వారు ఎవరు? వెనుక ఎలాంటి ఉద్దేశాలు ఉన్నాయి? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. యువత ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, రాజకీయాల పేరుతో తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మరోవైపు, వీరిపై జంతు హింస చట్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా కూడా పలు చోట్ల జగన్ ఫ్లెక్సీల ముందు వైసీపీ శ్రేణులు జంతు బలులు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి.

## మారేడుమిల్లికి వెళ్లే పర్యాటకులకు

# పోలీసుల హెచ్చరిక

## మందు పాతరలను గుర్తించిన భద్రతాబలగాలు

**కొనసాగుతున్న మందు పాతరలను వెలికి తీసే కార్యక్రమం**

**పని పూర్తయ్యేంత వరకు ఆ ప్రాంతాలకు వెళ్లొద్దని పోలీసుల హెచ్చరిక**



అల్లూరి **డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**
అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలోని అటవీ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. ఈ క్రమంలో, అక్కడకు వెళ్లే పర్యాటకులకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. గత నెలలో మారేడుమిల్లి ప్రాంతంలో ఎన్ కౌంటర్లు జరిగిన సంగతి తెలిసిందే. అనంతరం జరిగిన కూంబింగ్ లో మారేడుమిల్లిలోని లోతట్టు ప్రాంతాల్లో కొన్ని ప్రెజర్ మైన్లు, ల్యాండ్ మైన్లు అమర్చినట్టు గుర్తించారు. భద్రతాదళాలను హతమార్చేందుకు మావోలు వీటిని అమర్చారు.
ప్రస్తుతం కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలు... వీటిని వెలికితీసే పనిలో ఉన్నాయి. ఇప్పటికే కొన్ని మైన్లను వెలికి తీశాయి. మరోవైపు, మారేడుమిల్లి లోతట్టు ప్రాంతాలను జల్లెడపట్టి మిగిలిన మందు పాతరలను కూడా వెలికి తీసే చర్యలను కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, మందు పాతరలను వెలికి తీసేంతవరకు పర్యాటకులు, ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని పోలీసులు హెచ్చరించారు.

# విశాఖలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం

## 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహణ

విశాఖపట్టణం,**డిసెంబర్27( రిపబ్లిక్ న్యూస్)**::విశాఖ మహా నగరంలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు 17 వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరుసగా ఈ ఏడాది కూడా స్మార్ట్ సిటీ విశాఖలో గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యూత్ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులు సమ్మేళనంలో పాల్గొంటారని అన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడం, గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఇక్కడ వారికి చాటి చెప్పడమే ఈ సమ్మేళనం లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో ఆదివాసీ యువతీ యువకులు ప్రభుత్వ పారిశ్రామిక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని చెప్పారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా తెలియజేయునున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల గిరిజన యువతీ యువకులు ఆయా ప్రాంతాల కళారూపాలను ప్రదర్శిస్తారని అన్నారు. దేశ పురోగతిలో గిరిజనులను భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సమ్మేళనం ఎంతగానో దోహద పడుతుందని డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో నేరయోభారత్ రిసోర్స్ పర్సన్ ఎన్ నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.
-------

# ఆస్ట్రేలియా ఓటమితో టీమిండియాకు లాభం..



ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బాక్సింగ్ డే టెస్ట్ కేవలం 2 రోజుల్లోనే ముగిసింది. నాలుగో టెస్టులో మొదటి రోజు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే ఇంగ్లాండ్ ప్రదర్శన ఆసీస్ కంటే దారుణంగా ఉంది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 110 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఆస్ట్రేలియా పరిస్థితిలో మార్పు రాలేదు. ఆసీస్ రెండో ఇన్నింగ్సులో 132 పరుగులు మాత్రమేచేసింది. 175 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మూడో సెషన్‌లో ఛేదించింది. తొలి ఇన్నింగ్స్ లో తడబడిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో రాణించింది. దాంతో ఆసీస్ గడ్డమీద 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-2027 సైకిల్‌లో ఇది ఆస్ట్రేలియాకు తొలి ఓటమి. ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు కూడా కొంత ప్రయోజనం చేకూర్చింది.మెల్‌బోర్న్ టెస్టు లో టాస్ గెలిచి ఇంగ్లాండ్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఇంగ్లాండ్ తరపున తొలి ఇన్నింగ్స్‌లో జోష్ టంగ్ 5 వికెట్లు పడగొట్టడంతో ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 152 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా బౌలర్లు మైఖేల్ నెసెర్, స్కాట్ బౌలాండ్ విరుచుకుపడటంతో ఇంగ్లాండ్ 110 పరుగులకే ఆలౌట్ అయింది. మైఖేల్ 4 వికెట్లు, స్కాట్ 3 వికెట్లు తీశారు. మిచెల్ స్టార్క్ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లను ఔట్ చేశాడు. రెండో ఇన్నింగ్స్ మరింత ఉత్కంఠగా సాగింది. ఇంగ్లాండ్ బౌలర్లు చెలరేగడంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 8 మంది బ్యాట్స్‌మెన్‌లు రెండంకెల స్కోరు కూడా చేయలేకపోయారు. ట్రావిస్ హెడ్ 46, స్టీవ్ స్మిత్ 24 పరుగులు చేశారు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ తరపున జాక్ క్రాలీ (37), బెన్ డకెట్ (34) మంచి ఆరంభాన్ని అందించారు. ఆ తర్వాత జాకబ్ బెథెల్ 40 పరుగులతో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఇది ఇంగ్లాండ్‌కు మూడో విజయం మాత్రమే. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఇప్పటికే గెలిచింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-2027 సైకిల్‌లో ఇది ఆస్ట్రేలియాకు తొలి పరాజయం. ఈ ఓటమి తర్వాత కూడా జట్టు పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలోనే ఉంది. అయితే ఈ ఓటమితో ఆస్ట్రేలియా గెలుపు శాతం 100 నుండి 85.71కి తగ్గింది. జట్టుకు 72 పాయింట్లు ఉన్నాయి. ఈ ఓటమి భారత్ సహా ఇతర జట్లకు కలిసొస్తుంది. ఎందుకంటే ఆసీస్ మొదటి 6 టెస్టుల్లో ఒక్క టెస్టు కూడా ఓడిపోలేదు. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ జట్టు రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 3 మ్యాచ్‌లలో 2 గెలిచింది. ఆస్ట్రేలియా ఈ ఓటమితో న్యూజిలాండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్‌లకు, భారత్‌కు ప్రయోజనం కలిగింది. భారత జట్టు 9 టెస్టుల్లో 4 మ్యాచ్‌లు గెలిచి, 4 టెస్టులో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఇండియా 48.15 గెలుపు శాతంతో పట్టికలో ఆరో స్థానంలో ఉంది.

# బౌలర్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన విరాట్ కోహ్లీ..



విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లీని ఔట్ చేసిన గుజరాత్ స్పిన్నర్ విశాల్ జైస్వాల్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. విశాల్ వేసిన ఒక బంతికి కింగ్ కోహ్లీ ముందుకు వచ్చి షాట్ ఆడబోయాడు. కానీ ముందుకు వచ్చిన తర్వాత కోహ్లీ ఆ షాట్ ఆడలేనని గ్రహించి, డిఫెన్స్ చేయబోయాడు. అయితే కోహ్లీ బంతిని ఆపలేకపోయాడు. బంతి టర్న్ అయి బయటకు వెళ్లింది, వికెట్ కీపర్ స్టంప్ చేసి కోహ్లీ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అయితే విజయ్ హజారే ట్రోఫీలో ఈ మ్యాచ్ ఢిల్లీ గెలిచింది. మ్యాచ్ తర్వాత కోహ్లీ తన వికెట్ తీసిన బౌలర్ విశాల్‌కు ఒక స్పెషల్ గిఫ్ట్ ఇచ్చాడు. రన్ మేషిన్ విరాట్ కోహ్లీతో పాటు ఢిల్లీకి చెందిన నలుగురు బ్యాట్స్‌మెన్‌లను విశాల్ జైస్వాల్ ఔట్ చేశాడు. అతను నితీష్ రాణా, రిషబ్ పంత్, అర్పిత రాణాలను ఔట్ చేశాడు. అందులో కోహ్లీ వికెట్ చాలా ప్రత్యేకం. విశాల్ మాట్లాడుతూ, కోహ్లీ వికెట్ జీవితాంతం మర్చిపోలేనని చెప్పాడు.విశాల్ జైస్వాల్ విరాట్ కోహ్లీని ఔట్ చేసిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, "ప్రపంచ క్రికెట్‌లో అతన్ని డామినేట్ చేయడం చూడటం నుంచి, అతడితో ఒకే స్టేడియంలో ఆడటం, ఆపై కోహ్లీ వికెట్ తీయడం వరకు, ఇది నేను ఎప్పుడూ ఊహించని ఒక క్షణం. విరాట్ భాయ్ వికెట్ తీయడం నేను ఎప్పటికీ గుర్తుంచుకునే క్షణం. ఈ అవకాశం, ఈ జర్నీ, ఈ ఆట నాకు ఇచ్చిన ప్రతిదానికీ నేను క ృతజ్ఞుడను" అని క్యాప్షన్‌లో రాశాడు. తన వికెట్ తీసిన బంతిపై కోహ్లీ సంతకం చేసి ఆ బౌలర్ విశాల్ జైస్వాల్‌కు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చాడు. యంగ్ బౌలర్ ను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతడిలో నూతనోత్సాహాన్ని నింపేందుకు కోహ్లీ తన వికెట్ తీసిన బౌలర్ కు ఆ బంతిపై సిగ్నేచర్ చేసి ఇచ్చాడు. దాంతో ఆ బౌలర్ కు ఈ జీవితంలో మరుపురాని క్షణంలా మారిపోయింది. విరాట్ కోహ్లీ 2010 తర్వాత మొదటిసారి విజయ్ హజారే ట్రోఫీలో భాగస్వామి అయ్యాడు. కోహ్లీ డిసెంబర్ 24న ఆంధ్రతో జరిగిన మొదటి మ్యాచ్‌లో 131 పరుగులు చేశాడు. 101 బంతుల్లో ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో అతను 3 సిక్సర్లు, 14 ఫోర్లు కొట్టాడు. కోహ్లీ రెండో మ్యాచ్‌లో గుజరాత్‌పై 61 బంతుల్లో 1 సిక్సర్, 13 ఫోర్ల సహాయంతో 77 పరుగులు చేశాడు. కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో తొలి 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడేందుకు ఢిల్లీ జట్టుతో చేరాడు. అయితే అతను ఢిల్లీ కోసం మరో మ్యాచ్ ఆడే అవకాశం ఉందని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కానీ ఇది న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం జట్టుతో చేరడంపై ఆధారపడి ఉంటుంది.

## హర్మన్ ప్రీత్ కౌర్ అరుదైన ఘనత..



అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో టీమిండియా మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చరిత్ర స ృష్టించింది. మహిళల టీ20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచుల్లో విజయాన్ని అందించిన కెప్టెన్‌గా రికార్డులకు ఎక్కింది. తిరువనంతపురం వేదికగా శ్రీలంకతో జరిగిన మూడవ టీ20 మ్యాచ్‌లో.. భారత్ విజయం సాధించడం ద్వారా హర్మన్ ఈ అరుదైన ఘనత అందుకుంది. టీ20ల్లో కెప్టెన్‌గా హర్మన్‌కు ఇది 77వ విజయం. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ మెగ్ లాన్నింగ్‌ను అధిగమించింది. మెగ్ లాన్నింగ్ 100 మ్యాచ్‌ల్లో ఆసీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించగా 76 మ్యాచ్‌ల్లో విజయాన్ని అందించింది. ఇక హర్మన్ విషయానికి వస్తే.. 130 మ్యాచ్‌ల్లో సారథ్యం వహించగా 77 మ్యాచ్‌ల్లో గెలిపించింది.అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక విజయాలను అందించిన కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ కౌర్ చరిత్ర స ృష్టించింది. శ్రీలంకపై కెప్టెన్‌గా హర్మన్‌కు ఇది 16వ విజయం. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో శ్రీలంక మహిళల జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. నిరీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. భారత బౌలర్లలో పేసర్ రేణుకా సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టింది. స్పిన్నర్ దీప్తి శర్మ మూడు వికెట్లు తీసింది. ఆ తరువాత షెఫాలి వర్మ (79 నాటౌట్ బీ 42 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లు) దంచికొట్టడంతో 113 పరుగుల లక్ష్యాన్ని భారత్ 13.2 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి అందుకుంది. ఈ విజయంతో భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సొంతం చేసుకుంది.

# మూడో టీ20లో శ్రీలంక చిత్తు

## సిరీస్ ఇండియా మహిళల జట్టు కైవసం



తిరువనంతపురంలో భారత్, శ్రీలంకల మధ్య జరిగిన మూడో టీ20లో ఇండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో సిరీస్ భారత్ కైవసం అయ్యింది. తొలుత రేణుకా సింగ్, దీప్తి శర్మ బౌలింగ్ అటాక్ వల్ల శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 112 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ చాలా సులువుగా ఛేదించింది. కేవలం 13.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షెఫాలీ వర్మ (79పరుగులు: 3 సిక్స్‌లు, 11 ఫోర్లు) వరుసగా రెండో అర్ధశతకంతో అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (21పరుగులు: 2 ఫోర్లు) రాణించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నెమ్మదిగా బ్యాటింగ్ చేసింది. వాస్తవానికి హాసిని పెరీరా (25 పరుగులు: 5 ఫోర్లు) దూకుడుగా బ్యాటింగ్ చేసినప్పటికీ, మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ చమరి ఆటపట్టు (3 పరుగులు) పరుగులు తీయడానికి బాగా ఇబ్బంది పడింది. చివరికి 5వ ఓవర్లో దీప్తి శర్మ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఆటపట్టు ఔటైంది. అనంతరం రేణుకా సింగ్ లిటరల్‌గా మాయ చేసింది. ఆరో ఓవర్లో 2 వికెట్లు పడగొట్టింది. రెండో బంతికి హాసినీని, చివరి బంతికి హర్షిత (2)ను పెవిలియన్ పంపించింది. తరువాత రేణుకా బౌలింగ్‌లోనే నిలాక్షిక సిల్వ (4) ఎల్బీగా వెనుదిరిగింది. 10 ఓవర్లు ముగిసే సరికి ఆ జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తరువాత దూకుడుగా ఆడిన కవీషా (20 పరుగులు: 1 సిక్స్, 2 ఫోర్లు)ను దీప్తి ఔట్ చేసింది. దీంతో 85 పరుగులకే శ్రీలంక టీమ్ సగం వికెట్లు కోల్పోయింది. 16వ ఓవర్లో రేణుకా సింగ్ పరుగులేమీ ఇవ్వకుండానే ఓ వికెట్ తీసింది. అనంతరం దీప్తి బౌలింగ్‌లో శ్రీలంక ఏడో వికెట్ కోల్పోయింది. దీంతో 20 ఓవర్లకు లంక జట్టు 112 పరుగులు మాత్రమే చేయగలిగింది. టీమ్‌ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ప్రపంచ రికార్డును అందుకుంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్న ఆస్ట్రేలియా పేసర్ మెగాన్ షట్ (151)ను ఆమె సమం చేసింది. శ్రీలంకతో మూడో టీ20లో 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన దీప్తి.. షట్ రికార్డును చేరుకుంది. దీప్తి 131 టీ20ల్లో 18.73 సగటుతో 151 వికెట్లు తీసింది. షట్ కంటే దీప్తి 8 మ్యాచ్‌లు ఎక్కువ ఆడింది. మొత్తంగా మహిళల క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తి (333) మూడో స్థానంలో ఉంది. జులన్ గోస్వామి (భారత్-355), కేథరిన్ బ్రంట్ (ఇంగ్లాండ్-335) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. శ్రీలంకతో టీ20 సిరీస్ ముగిసేలోపు ఆమె రెండో స్థానానికి చేరుకోవచ్చు. "ఇది మాకు గొప్ప సిరీస్. ప్రపంచకప్ విజయం తర్వాత మేం మా ఆటతీరు ఎలా ఉండాలన్నదానిపై చర్చించుకున్నాం. టీ20ల్లో మరింత దూకుడుగా ఆడాలనుకున్నాం. ఎందుకంటే ఈ ఫార్మాట్లో తర్వాతి ప్రపంచకప్ ఆడాల్సి ఉంది. ఇప్పటిదాకా మా ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. బౌలర్ల ప్రదర్శన ఎక్కువ సంత ృప్తినిస్తోంది. టీ20ల్లో బౌలింగ్ చాలా కీలకం. ఈ సిరీస్ విజయంలో బౌలర్ల పాత్రే కీలకం. ఈ మ్యాచ్‌లో రేణుక గొప్పగా బంతులేసింది. శ్రీలంకకు టాప్ ఆర్డరే ప్రధానం. ప్రధాన బ్యాటర్ల వికెట్లు తీసి రేణుక మాకు పైచేయి సాధించే అవకాశమిచ్చింది. తొలి ఓవర్లో బంతులు సరిగా పడకపోయినా.. తర్వాత పుంజుకుని నాలుగు వికెట్లు తీయడం గొప్ప విషయం" అని హర్మన్‌ప్రీత్ సింగ్ తెలిపింది.

# దుమ్మురేపుతున్న జీషన్ అన్సారీ



ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ స్పిన్నర్ జీషన్ అన్సారీ దుమ్మురేపుతున్నాడు. ఈ టోర్నీలో ఉత్తరప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జీషన్ అన్సారీ.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నాలుగేసి వికెట్లతో మొత్తం 8 వికెట్ల పడగొట్టాడు. అతని సంచలన బౌలింగ్ ప్రదర్శనతో యూపీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. చండీగఢ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో యూపీ 227 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ నిరీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 367 పరుగులు చేసింది. రింకు సింగ్(60 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 106) భారీ శతకంతో చెలరేగగా.. ధ్రువ్ జురెల్(67) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం చండీగఢ్ 29.3 ఓవర్లలో 140 పరుగులకే ఆలౌటైంది. జీషన్ అన్సారీ(4/29) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. హైదరాబాద్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనూ జీషన్స్ అన్సారీ(4/31) నాలుగు వికెట్లతో యూపీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో యూపీ 324/5 స్కోర్ చేయగా.. హైదరాబాద్ 240 పరుగులకే ఆలౌటైంది. జీషన్ అన్సారీ సంచలన ప్రదర్శన నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత సీజన్‌లో హైదరాబాద్ తరఫున 10 మ్యాచ్‌లు ఆడిన జీషన్ అన్సారీ 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఇందులో ఒకే మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. అతని వైఫల్యం ఆరెంజ్ ఆర్మీ విజయవకాశాలను దెబ్బతీసింది.

# ఐపీఎల్ లో బంగ్లా క్రికెటర్లు ఆడితే పిచ్‌లు డ్యామేజ్ చేస్తాం

## ఐపీఎల్‌లో బంగ్లా ప్లేయర్లు ఉండకూడని సాడువుల వార్నింగ్

బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస తాజాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వరకు చేరుకుంది. అక్కడి నిరసనల సెగలు ఐపీఎల్‌ను తాకాయి. వచ్చే ఏడాది వేసవిలో జరగనున్న ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఆడేందుకు అనుమతిస్తే, ఐపీఎల్ మ్యాచ్‌లను అడ్డుకుంటామని మధ్యప్రదేశ్ ఉజ్జయిన్‌కు చెందిన సాధువులు, హిందూ మత పెద్దలు హెచ్చరిక జారీ చేశారు. ఈ లీగ్‌లో బంగ్లా ప్లేయర్లు ఆడేందుకు వీల్లేదని వారు పేర్కొన్నారు.ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ హింసాత్మక దాడిలో హిందూ సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మ ృతి చెందారు. దీంతో యావత్ హిందూ సమాజం దిగ్భ్రాంతికి గురైంది. ఈ క్రమంలోనే ఉజ్జయిన్ రిన్‌ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయ ప్రధాన పూజారి మహావీర్ నాథ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన క్రికెటర్లు పాల్గొన్నట్లైతే, ఆ మ్యాచ్‌లను ఆపడానికి సాధువులు, యోధులు స్టేడియంలోకి ప్రవేశిస్తారని హెచ్చరించారు. మైదానంలోని పిచ్‌లను ధ్వంసం చేసి మ్యాచ్‌లకు అంతరాయం కలిగిస్తామని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.యితే బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దారుణాలను ఇక్కడి అధికారులు పట్టించుకోకపోవడమే కాకుండా, ఆ దేశ క్రికెటర్లను భారత్‌లో ఆడటానికి అనుమతిస్తున్నారంటూ సాధువులు మండిపడ్డారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఏ క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతించకూడదని తెలిపారు. ఈ మేరకు ప్రముఖ వార్తా ఏజెన్సీ %×ూచీూ%తో పేర్కొన్నారు.2026 మినీ వేలంలో బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ ధరకు దక్కించుకుంది. అతడిని రూ. 9.20 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. 2016 నుంచి ఈ బంగ్లా ఫాస్ట్ బౌలర్ ఐపీఎల్ ఆడుతున్నాడు.

# స్టన్నింగ్ లుక్ లో మృణాల్..



టాలీవుడ్, బాలీవుడ్ లో హీరోయిన్ గా అతి తక్కువ సమయంలోనే స్టార్డం సంపాదించుకున్న వారిలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. అందం, అభినయంతో పాటు అదిరిపోయే ఫిట్నెస్ ని మెయింటైన్ చేస్తూ ఉంటుంది. 2013లో మొదటిసారి హిందీ సీరియల్ ద్వారా కెరీర్ ను ఆరంభించిన ఈమె.. ఆ తర్వాత 2014లో హలో నందన్ అనే మరాఠీ చిత్రం ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. అలా హిందీ , మరాఠీ అంటూ ఎన్నో చిత్రాలలో నటించినా కూడా పెద్దగా క్రేజ్ రాలేదు. కానీ ఎప్పుడైతే తెలుగులో సీతారామం అనే చిత్రంలో నటించిందో.. అప్పుడే ఊహించని క్రేజ్ లభించింది. హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి వారసుడు ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో నటించిన చిత్రం ఇది. ఇటు ఇద్దరికీ కూడా ఈ సినిమా మంచి విజయాన్ని అందించింది. ఈ సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి సినిమాలలో నటించింది ఈ ముద్దుగుమ్మ. అయితే ది ఫ్యామిలీ స్టార్ డిజాస్టర్ కావడంతో అవకాశాలు తలుపు తట్టలేదు. కానీ ఇప్పుడు అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్ గా అవకాశం అందుకుంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా ఉండగా మరోవైపు నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కొన్నిసార్లు తన అందాలతో బ్లాస్ట్ చేయడమే కాకుండా మరికొన్నిసార్లు ఆశ్చర్యపరిచేలా ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ లైఫ్ స్టైల్ ఇండియా కవర్ పేజ్ కోసం ఫోటోలకు ఫోజులిచ్చింది ఆ ఫోటోలను తాజాగా తన ఇంస్టాగ్రామ్ లేదు కదా పంచుకుంది. ఈ ఫోటోలలో మృణాల్ ఠాకూర్ చాలా స్టైలిష్ లుక్కులో కనిపించడమే కాకుండా తన డ్రెస్సింగ్ స్టైల్ తో కూడా అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఫుల్ స్లీవ్ బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో గ్రీన్ అండ్ వైట్ బ్లాక్ చెక్స్ తో డిజైన్ చేసిన షార్ట్ ధరించింది. బ్లాక్ కలర్ చైర్ వద్ద స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. అలా స్టన్నింగ్ లుక్ లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ తన అందాలతో మరోసారి అభిమానులను మెస్మరైజ్ చేసింది.మృణాల్ ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. అడవి శేషుతో డెకాయిట్ చిత్రంలో , కార్తీ నటిస్తున్న సన్నాఫ్ సర్దార్ 2 , అల్లు అర్జున్ 22వ చిత్రంలో కూడా నటిస్తోంది. వీటితోపాటు మరో రెండు , మూడు హిందీ చిత్రాలలో కూడా నటిస్తోంది మృణాల్ ఠాకూర్. ఏది ఏమైనా ఈమధ్య భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఇంకొక వైపు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

# పన్వేల్ ఫామ్‌హౌస్‌లో సల్మాన్ ఖాన్ 60వ బర్త్‌డే..

## హాజరైన ధోనీ, బాలీవుడ్ సెలబ్రిటీలు



బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 60వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా తన పన్వేల్ ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు.సల్మాన్ తల్లిదండ్రులు సలీం ఖాన్, సల్మా ఖాన్ వేడుక ప్రాంగణం వద్ద కనిపించారు. సోదరులు అర్బాజ్ ఖాన్ తన భార్య షురా ఖాన్, వారి నవజాత శిశువుతో కలిసి హాజరు కాగా, సోహైల్ ఖాన్ కూడా పాల్గొన్నారు. సోదరీమణులు అర్పితా ఖాన్ శర్మ, అల్విరా ఖాన్ అగ్నిహోత్రి తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. ఈ పార్టీకి నటులు సంజయ్ దత్, ఆదిత్య రాయ్ కపూర్, క్రికెటర్ ఎంఎస్ ధోనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు రితేశ్ దేశ్‌ముఖ్ తన భార్య జెనీలియా, కుమారులతో విచ్చేశారు. అలాగే సంగీతా బిజ్లానీ, మహేశ్ మంజ్రేకర్, హుమా ఖురేషి, మికా సింగ్, మనీశ్ పాల్ వంటి పలువురు ప్రముఖులు సల్మాన్ పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు.

ఇక, సినిమాల విషయానికొస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం అపూర్వ లఖియా దర్శకత్వంలో "బ్యాటిల్ ఆఫ్ గల్వాన్" అనే చిత్రంలో నటిస్తున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ ఘర్షణలో 20 మంది భారత సైనికులు వీరమరణం పొందిన విషయం తెలిసిందే.

# 'దండోరా' ఎంతో ఆకట్టుకుందన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



శివాజీ, నవదీప్, నందు, బింధు మాధవి కీలక పాత్రల్లో నటించిన సినిమా 'దండోరా' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే, సామాజిక అంశాలపై ఆధారపడిన కథతో ఆసక్తిని రేపిన ఈ సినిమా... విడుదలైన తర్వాత కూడా అదే స్థాయిలో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం, సహజమైన పాత్రలు, భావోద్వేగాలను తాకే కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. థియేటర్లలో స్పందన పెరుగుతున్న కొద్దీ, రోజురోజుకూ ఈ సినిమా ప్రదర్శితమవుతున్న స్క్రీన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. మొదటి షో నుంచే మంచి వసూళ్లు రాబడుతూ దూసుకెళుతోంది. ఇదిలా ఉండగా, తాజాగా తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని వీక్షించారు. సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణ మట్టిలో పుట్టిన కథగా 'దండోరా' తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ జీవనశైలిని, ఇక్కడి మనుషుల మధ్య ఉన్న సూక్ష్మమైన సంబంధాలను చాలా సహజంగా చూపించారని ప్రశంసించారు. మన చుట్టూ జరుగుతున్నా, చాలాసార్లు పట్టించుకోని ఒక సామాజిక సమస్యను ఈ సినిమా సున్నితంగా ప్రశ్నిస్తుందని, ప్రేక్షకులను ఆలోచించేలా చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించడంలో 'దండోరా' పూర్తిగా విజయవంతమైందని అన్నారు. 'బలగం' సినిమా తర్వాత అదే స్థాయిలో హృదయాన్ని తాకిన చిత్రంగా 'దండోరా'ను కోమటిరెడ్డి అభివర్ణించారు. ఈ సినిమా ద్వారా తెలంగాణ సంస్కృతి, భావోద్వేగాలు మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాయని పేర్కొన్నారు. మంచి సందేశంతో కూడిన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన 'దండోరా' టీమ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# చిరు-వెంకీల మాస్ జాతర..

## 'మన శంకరవరప్రసాద్ గారు' సాంగ్ ప్రోమో విడుదల

సంక్రాంతి బరిలో నిలవనున్న మెగాస్టార్ చిరంజీవి కొత్త చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలోని 'ఆర్ యూ రెడీ' అనే మాస్ సాంగ్ ప్రోమోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కలిసి స్టెప్పులేయడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ ప్రోమోలో మెగాస్టార్ తనదైన గ్రేస్‌తో అదరగొడితే, వెంకటేశ్ తన మార్క్ స్టైల్‌తో ఆకట్టుకున్నారు. ఇద్దరు అగ్ర తారలను ఒకే ఫ్రేమ్‌లో చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. విడుదలైన కొద్దిసేపటికే ఈ సాంగ్ ప్రోమో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ చిత్రంలో వెంకీ ఓ కీలకమైన అతిథి పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12 విడుదల కానుంది. ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పూర్తి పాటను డిసెంబర్ 30న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.



# 5 కోట్లు దాటేసిన 'శంబాల'.. బాక్సాఫీస్ దగ్గర ఆది జోరు!

యంగ్ హీరో ఆది సాయికుమార్ చాలా కాలం తర్వాత బాక్సాఫీస్ దగ్గర స్ట్రాంగ్ గా నిలబడ్డాడు. రొటీన్ మాస్ మసాలా కథలకు దూరంగా, 'శంబాల' అనే మిస్టిక్ థ్రిల్లర్ తో వచ్చి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నాడు. డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమాకు తొలి షో నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. విభిన్నమైన కథాంశం, ఉల్క పడటం అనే కొత్త పాయింట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో థియేటర్ల దగ్గర సందడి కనిపిస్తోంది. సాధారణంగా చిన్న సినిమాలకు మౌత్ టాక్ చాలా ముఖ్యం. 'శంబాల' విషయంలో అదే మ్యాజిక్ జరుగుతోంది. సినిమా బాగుందనే మాట ఒకరి నుంచి ఒకరికి పాకడంతో, రెండవ రోజు బుకింగ్స్ బాగా పెరిగాయి. కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా, కథలో ఉన్న ఎమోషన్ కూడా వర్కవుట్ అవ్వడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఆసక్తి చూపిస్తున్నారు. %కాశ్రీంశీ =ఘుం% – సూర్యతో వెంకీ రిస్క్ తీసుకోవడం లేదుగా? సినిమాలో ఆది సాయికుమార్ నటన చాలా సెటిల్డ్ గా ఉండటం, మేకింగ్ క్వాలిటీ రిచ్ గా ఉండటం సినిమాకు ప్లస్ అయ్యింది. దర్శకుడు యుగంధర్ ముని ఎంచుకున్న పాయింట్, దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తోంది. ముఖ్యంగా క్లైమాక్స్ ఎపిసోడ్స్, సాయికుమార్ వాయిస్ ఓవర్ సినిమా స్థాయిని పెంచాయని ఆడియెన్స్ అంటున్నారు. అందుకే ఎలాంటి భారీ ప్రచార ఆర్భాటాలు లేకపోయినా జనం థియేటర్లకు వస్తున్నారు. బాక్సాఫీస్ నంబర్స్ విషయానికి వస్తే, ఆది కెరీర్ లోనే బెస్ట్ ఫిగర్స్ నమోదవుతున్నాయి. సినిమా సక్సెస్ ను సెలబ్రేట్ చేస్తూ చిత్ర బృందం లేటెస్ట్ గా ఒక పోస్టర్ ను రిలీజ్ చేసింది.




# చరణ్ తో రుక్మిణి..?



కన్నడ భామ రుక్మిణి వసంత్ ఇప్పుడు అన్ని భాషల్లో హాట్ ఫేవరేట్ హీరోయిన్ అయ్యింది. సప్త సాగరాలు దాటి సినిమాతో ఆమె పాపులర్ అవగా తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే ఆ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఇక రీసెంట్ గా కాంతారా చాప్టర్ 1 తో సూపర్ హిట్ అందుకున్న అమ్మడు నెక్ట్స్ ఎన్టీఆర్ డ్రాగన్ లో ఛాన్స్ పట్టేసింది. తారక్ తో సినిమా పడితే అమ్మడికి స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఈ క్రమంలో తెలుగులో రుక్మిణికి ఫుల్ డిమాండ్ ఏర్పడింది. రుక్మిణి కూడా తెలుగులో వస్తున్న ఆఫర్లకు సూపర్ హ్యాపీగా ఉంది.ఎన్టీఆర్ సినిమా పూర్తి కాకముందే రుక్మిణికి ఉన్న ఫాలోయింగ్ చూసి స్టార్ ఛాన్స్ లు వస్తున్నాయి. ఈ క్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన నెక్ట్స్ సినిమాలో రుక్మిణితో రొమాన్స్ చేయబోతున్నాడట. పెద్ది తో మార్చి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు చరణ్. ఈ సినిమా తర్వాత సుకుమార్ తో ఒక సినిమా ప్లానింగ్ ఉంది. రంగస్థలం తో ఈ కాంబో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకోగా మరోసారి ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నారు.సుకుమార్, చరణ్ సినిమాలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ ని ఫిక్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. మొన్నటిదాకా రష్మిక వెంట పడిన టాలీవుడ్ మేకర్స్ ఇప్పుడు రుక్మిణి వసంత్ తో సినిమాకు రెడీ అనేస్తున్నారు. అమ్మడు కూడా తన లుక్స్ తో ఆకట్టుకుంటుంది. కాంతార 1 తో రుక్మిణి సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా తర్వాత సౌత్ లోనే కాదు నేషనల్ వైడ్ గా ఎక్కువగా సెర్చ్ చేసే హీరోయిన్ గా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది రుక్మిణి.సో ఆ పాపులారిటీని క్యాష్ చేసుకోవాలనే ప్లానింగ్ తోనే మన మేకర్స్ అమ్మడికి వరుస ఛాన్స్ లు ఇస్తున్నారు. తెలుగులో ఎన్ టీ ఆర్ సినిమా వెంటనే చరణ్ సినిమా పడటంతో రుక్మిణికి నిజంగానే టాప్ రేంజ్ క్రేజ్ వచ్చేలా ఉంది.